జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 01 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 54 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం

**ప్రధాని పర్యటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మిగతా1 2లో..

## ఎసిబికి చిక్కిన లంచగొండి అధికారి

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): జిల్లాలోని ఓ ఫారెస్ట్ బీట్ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. జిల్లాలోని గుండాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నడిమిగూడెం ఫారెస్ట్ బీట్ అధికారి మిగతా 2లో..



## నేనసలే మంచి వాడిని కాను

- ఇరాను అణు ఒప్పిందానికి రావాల్సిందే
- అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు
- మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఇక కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం
- అమెరికాకు ఇరాన్ నేవీ కమాండర్ హెచ్చరిక

వాషింగ్టన్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు . కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది మిగతా 2లో..

## శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

- కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం
- మేడు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి) : మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వాములని... మిగతా 2లో..



# సెంట్రలైజ్డ్ ప్రాక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 30)ప్రజాజ్యోతి): విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు మిగతా 2లో..

## ప్రభుత్వ సలహాదారుగా వీహెచ్ నియామకం

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. క్యాబినెట్ హోదా కల్పించి, వీహెచ్‌ను సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డీజీపీగా పదవీ విరమణ చేసిన బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమించింది.





## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

**ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం**
**టీఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్**

హైదరాబాద్,ఏప్రిల్30 : 'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ మిగతా 12లో..

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

- ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం
- వీడ్కోలు సన్మానంలో డీజీపీ శివధర్ రెడ్డి
- కొత్త డీజీపీ సీవీ ఆనంద్‌కు అభినందనలు



హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మిగతా 12లో..



## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

- భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్
- అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి
- కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని ఆదేశం

**రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.**

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరాపై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని మిగతా 12లో..

## ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ

- కేవలం మూడు నెలలకే పరిమితం
- తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అనుమతి లేని మరియు అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న సామాన్య ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణను వేగవంతం చేసే ఉద్దేశంతో, ఎల్ఆర్ఎస్ ఫీజు మరియు ఇతర చార్జీలపై ఏకంగా 25 శాతం రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఈ మేరకు జీఓ ఎంఎస్ నెం. 131ని విడుదల చేసింది. ఈ రాయితీ పథకం మే 1నుంచి జూలై 31 వరకు మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుంది. ఈ గడువు లోపు తమ ఎల్ఆర్ఎస్ చార్జీలను చెల్లించే దరఖాస్తుదారులకు మాత్రమే ఈ 25 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తి చేయడంలో మిగతా 2లో..

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

- కేంద్రం అధికార దుర్వినియోగం చేసినా ప్రజలు మావెంటే
- వీడియో సందేశం విడుదల చేసిన మమతా బెనర్జీ

కోల్‌కతా,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 కంటే ఎక్కువ సీట్లను టీఎంసీ గెలుస్తుందని స్పష్టం చేశారు. 'మా-మాటి-మానుష్' స్ఫూర్తితో టీఎంసీ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పశ్చిమ బెంగాల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మమతా బెనర్జీ ఓ వీడియో సందేశం పోస్టు చేశారు.ఎన్నికల ఫలితం ఇప్పటికే తమ పార్టీకి మిగతా 12లో..

# సంపాదకీయం

## శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు !

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డుమీద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఇప్పుడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. అందుకే అనేక సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. అందుకే ప్రైవేట్ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైనవి శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం

మొదటిపేజీ తరువాయి..

అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా,



మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేనసలే మంచి వాడిని కాను

మొదటిపేజీ తరువాయి..

(జా ఎసజీని బి.నిబతినీనిబ). అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఎఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై- (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘకాలం పాటు దిగ్బంధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది.



అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివ ర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్టవిరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడనున్నట్లు తెలిపారు. ఆ ఆయుధం అమెరికాను తీవ్రంగా భయపెడుతుందని హెచ్చరించారు. దిగ్బంధనాన్ని ఎత్తివేస్తేనే.. హర్మూజ్‌ను తెరుస్తామంటూ ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఆనీనిజీటె ÷సబీపూ) తిరస్కరించారు. ఈ క్రమంలో ఇరాన్ నుంచి తాజా హెచ్చరికలు వచ్చాయి. 'అతిత్వరలో శత్రు బలగాలపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెట్టనుంది. అది వారి పక్కనే ఉంది. దానితో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని షారమ్ ఇరానీ పేర్కొన్నారు. అయితే, ఆ ఆయుధం ఏంటి అనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. హర్మూజ్ ను దిగ్బంధించి.. ఇరాన్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, చర్చలకు తీసుకురావాలనే అమెరికా వ్యూహాన్ని ఆయన కొట్టిపారేశారు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై తమ దళాలు దాదాపు ఏడు క్షిపణులతో విరుచుకుపడ్డాయన్నారు. దీంతో అది కొన్ని రోజులు కార్యకలాపాలను నిర్వహించలేకపోయిందన్నారు. అమెరికా దిగ్బంధనం ఉన్నప్పటికీ.. నౌకలు కొన్ని తమ ఓడరేవుల నుంచి వెళ్తున్నాయన్నారు. మరికొన్ని వాటి గమ్యస్థానాలకు కూడా చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈసందర్భంగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమ ప్రజల కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. శత్రువులు పశ్చాత్తాపం చెందేవరకు వారిని దెబ్బ కొడతామన్నారు.

# ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ

మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం. రాయితీ ప్రకటించడం ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ప్లాట్లను/లేఅవుట్లను రెగ్యులరైజ్ చేసుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్అప్రూవ్డ్ అండ్ ఇల్లీగల్ లేఅవుట్ రూల్స్-2020 కు సవరణలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఉత్తర్వులను జారీ చేస్తూ, తదుపరి చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్, మరియు పంచాయతీ రాజ్ కమిషనర్ సహా సంబంధిత అధికారులందరినీ ఆదేశించారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న అక్రమ లేఅవుట్ల సమస్యకు ఈ రాయితీ ద్వారా పరిష్కారం లభిస్తుందని, తక్కువ ధరకే తమ భూములను చట్టబద్ధం చేసుకునే సువర్ణావకాశం ప్రజలకు దక్కిందని అధికారులు విశ్లేషిస్తున్నారు.




## త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

మోదీ.. రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట- విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఏసిబికి చిక్కిన లంచగొండి అధికారి

మొదటిపేజీ తరువాయి..

బానోత్ నరేష్‌ను గురువారం రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. తన తండ్రికి ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల పోడు భూముల్లో అటవీ అధికారులు జోక్యం చేసుకోవద్దని కోరగా బీట్ అధికారి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించి బీట్ అధికారిని పట్టుకుని వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

## శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ విభాగము
జిల్లా కలెక్టర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ వారి డిక్లరేషన్ ప్రచురణ
ఫారం-VII (ముసాహిద ప్రకటన)
(భూసేకరణ, పునరుపాధి పునఃరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013) (కేంద్ర చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ (1) రూల్ 25 అనుసరించి)
రాజపత్రము నం (02) తేది: 06.03.2026
జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. G1/154/2023 తేది: 06.03.2026
ప్రత్యేక ఉప-కలెక్టర్ (భూ.సే.) యూనిట్-1 డాక్టర్ బి.ఆర్.అ.ప్రా.ప్రా. తేది: 11.02.2026
ఆసిఫాబాద్ లేఖ నం. బి/08/25
[illegible]
DIPR RO.NO:140/LA/PP/Advt/Pub/2026-27

## గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తా

### ఐటీడీఏ పీవో మంద మకరందు

ఉట్నూర్, ఏప్రిల్ 29, (ప్రజా జ్యోతి): ఉమ్మడి జిల్లాలో గిరిజనుల సమగ్ర సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మం ద మకరందు







తెలిపారు. బు ధవారం నాడు బాధ్యతల స్వీ కరణ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, గిరిజనుల జీవనోపాధి మెరుగుదలకు, విద్య, వైద్యం, ఉపా ధి రంగాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని అన్నారు.

సిరిసిల్ల జిల్లా గంభీరావ్‌పేట గ్రామానికి చెందిన మంద మ కరందు ఐటీ ఇంజనీరింగ్‌ను 2016–17లో పూర్తిచేశారు. అనంతరం అమెరికాలో ఉ ద్యోగాన్ని వదిలి సివిల్స్ సా ధించాలనే లక్ష్యంతో ఐఏఎస్ పరీక్ష రాసి, మొదటి ప్రయ త్నంలోనే 2020–21లో అర్హత సాధించారు. నిజామాబాద్‌లో శిక్షణ పూర్తి చేసిన ఆయన, జ గిత్యాల జిల్లాలో అదనపు కలె క్టర్ (లోకల్ బాడీ)గా తొలి ని యామకం పొందారు. తరువా త నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్‌గా హైదరాబాద్ రా జేంద్రనగర్‌లో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్‌గా సేవలందించారు.ప్రస్తుతం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నియమి తులైన మంద మకరందు, గిరి జన ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్ర జలకు అందుబాటులో ఉం టానని, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరి ష్కారానికి కృషి చేస్తానని పే ర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్ర తి అర్హుడికి చేరేలా చర్యలు తీ సుకుంటామని స్పష్టం చేశారు.

## గర్భిణీలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హెచ్‌ఈఓ పవర్ రవీందర్

నేరడిగొండ, ఏప్రిల్ 30 ( ప్రజాజ్యోతి): మండలంలోని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గుప్తాల గ్రామంలో గురువారం హై–రిస్క్ (ప్రమాదకర స్థితిలో ఉన్న) గర్భిణీ స్త్రీలకు



ఏఎన్‌సీ ఫాలో–అప్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పెందూర్ లక్ష్మీబాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గర్భిణీలకు రక్తపోటు, హిమోగ్లోబిన్ వంటి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ ( హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్ మాట్లాడుతూ.. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ముఖ్యంగా హై–రిస్క్ కేటగిరీలో ఉన్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త ఉయిక గంగామణి, అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ మరియు గర్భిణీలు పాల్గొన్నారు.

## ఓటమి గెలుపుకు తొలిమెట్టు..

### గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల

గుడిహత్నూర్ ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి) : చదువు అన్నది కేవలం మార్కులతో ముగిసిపోయేది కాదనీ, అది జీవితాంతం కొనసాగే నిరంతర ప్రక్రియ అని ఓటమి గెలుపుకు తొలిమెట్టులాంటిదని గుడిహ త్నూర్ సర్పంచ్ శ్రీమతి ఆడే శీల అన్నారు. పదవ తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా మండల పరిధిలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గురువారం ఆమె కీలక సందేశాన్ని అందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందిస్తూనే, విఫలమైన వారికి ఆమె ధైర్యం చెప్పారు. చెట్టు ముదిరితే గాలికి పడిపోతుంది కానీ, విత్తనం మట్టిలో కలిసి మొలకెత్తు తుందన్న సామెతను గుర్తు చేసారు. ఒక్క పరీక్షలో వెనుకబడటం అంటే జీవితంలో ఓడిపోవడం కాద న్నారు. ఉత్తీర్ణులైన వారు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని, లక్ష్యం వైపు సాగాలని సూచించారు. ఈ వయసులో పడే కష్టం భవిష్యత్తుకు పునాది అని గ్రహించాలనీ, ఫెయిల్ అయిన విద్యార్థులు సమయం వృధా చేయకుండా సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థుల విజయా ల్లో ఉపాధ్యాయుల పాత్రను ఆమె కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారు పడుతున్న శ్రమ అభినందనీయమన్నారు. ఫలితాలు ఆశించిన స్థాయి లో రానప్పుడు విద్యార్థులకు మనోధైర్యాన్ని ఇవ్వా ల్సింది గురువులేనని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి తీసుకురావద్దని, వారి ఇష్టాయి ష్టాలను గౌరవించాలని తల్లి దండ్రులకు ఆమె సూచిం చారు. విద్యార్థులు ప్రతి అనుభవం నుండి పాఠాలు నేర్చుకొని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.



## నూతన పిఓ ను కలిసిన నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకులు

### పెండింగ్ వేతనాలు చెల్లించాలని పిఓ కు వినతి

### వేతనాలు, సమస్యలు పరిష్కరించేందుకు పిఓ హామి

ఉట్నూర్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి ) : ఉట్నూర్ ఐపిడిఏ నూతన ప్రాజెక్ట్ అధికారిగా పదవి




బాధ్యతలు చేపట్టిన మంద మకరందకు గురువారం ఆయన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేబీసీ నారాయణ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఓ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిఒకు వారి సమస్యలు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అశ్రమ వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ పార్ట్ టైం శానిటేషన్ వర్కర్లు 9 నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయని వేతనాలు రాక చాలా చాలా ఇబ్బందులు పడుతున్నాడని కేబిసి నారాయణ నాయకులు పిఓ దృష్టికి తీసుకువెళ్లారు. నెలలు తరబడి వేతనాలు రాక పిల్లల చదువులు ఫీజులు, హౌస్ రెంట్ కట్టలేక ఎంతో సతమత అవుతున్నారని తెలిపినట్లు కేబీసీ నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన పిఓ సానుకూలంగా స్పందించి మీ సమస్యలు పెండింగ్ వేతనాల గురించిసర్ వివరంగా రాసి ఇవ్వండి నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మీకు వేతనాలు వచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని దీంతో నూతన పిఓ కు ఉమ్మడి జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. పి ఓ కు కలిసిన వారిలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖనాలుగో తరగతి ఉద్యోగుల సంఘంరాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే బి సి నారాయణ, అదిలాబాద్ జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సౌఖాత్ హుస్సేన్, నాయకులు సోనేరావు,మల్లేష్, కే అశోక్,కృష్ణ, భరత్, రామ్ కిషన్, రవి తదితరఉద్యోగులుపాల్గొన్నారు అని పి.బి.సి.నారాయణ తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

జన్నారం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి) జన్నారం డివిజన్ లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న



నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఇంధనపెల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీ నారాయణ తెలిపారు.ఎఫ్.డి.ఓ రామ్మోహన్ కు వచ్చిన సమాచారం మేరకు ఇంధనపెల్లి సెక్షన్ పరిధిలోని పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించగా వాగులు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు కనిపించడంతో వాటిని పట్టుకొని ఇంధనపెల్లి రేంజ్ కార్యాలయానికి తరలించమన్నారు.ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అడవి ప్రాంతంలోని ఈకో సెన్సిటివ్ జోన్లో అక్రమ ఇసుక రవాణా చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా అక్రమ కలప రవాణా చేసిన, వన్యప్రాణాలను వేటాడిన అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఇట్టి చర్యలకు పాల్పడితే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఏ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రవి,ఎఫ్.బి.ఓ లు రాజేశ్వర్, శ్రీనివాస్ బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

## ధర్మారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జన్నారం,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి)



మండలంలోని ధర్మారం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహకార శాఖ సీనియర్ కో–ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ వెట్టెం రాజేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పందిరి నడిపి భీమయ్య, ఉపాధ్యక్షులు గా పందిరి నరసయ్య,కార్యదర్శి గా చిట్యాల భీమయ్య,కార్యవర్గ సభ్యులు గా పందిరి లచ్చన్న,చిట్యాల పెద్ద భీమలింగు,గుమ్ముల చంద్రయ్య,పందిరి లింగయ్య,చిట్యాల భీమయ్య,పందిరి పెద్ద భీమయ్య లను ఏనుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి గ్రామస్తులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు పందిరి నడిపి భీమయ్య తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలి

### ప్రధాన రహదారిపై బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా

జన్నారం,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి) వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్




చేస్తూ జన్నారం మండల కేంద్రంలో గురువారం రోజున ప్రధాన రహదారిపై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పేరుతో, ఇతర కారణాలతో కొనుగోలు చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆరోపించారు.వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మండల అధ్యక్షుడు మధుసూదన్,జిల్లా నాయకులు కొంతం శంకరయ్య, మాజీ అధ్యక్షుడు గోలి చందు, బద్రి నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బెడద గోపాల్ నాయకులు,బీజేపీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మాచాపూర్ లో వరి కొనుగోలు కేంద్రం కోసం ఈటల శ్రీనివాస్ కు వినతి పత్రం

లక్ష్మణ చాంద, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి): మండలంలోని మాచాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ కు గురువారం రోజున మాచాపూర్ విడిసి సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్ వెంటనే ఈ విషయాన్ని నిర్మల్



నియోజకవర్గం ఇన్చార్జి కూ చాడి శ్రీహరి రావుకు మరియు నిర్మల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ్ భీమ్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు సానుకూలంగా స్పందించి వారు మాచాపూర్ గ్రామానికి సబ్ సెంటర్ ను మంజూరు చేస్తామని తెలుపగా గ్రామస్తులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో మాచాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాయదా రి ముత్యం, నాయకులు బిట్లింగు రజనీకాంత్, రవీందర్, రమేష్, గోవర్ధన్, నారాయణ, అశోక్, వినోద్, లింగన్న, గంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

నేరడిగొండ, ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి: అమెరికన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకుని నియోజకవర్గానికి విచ్చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని నేరడిగొండ మండలంలోని



కుమారి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజాసేవలో ఉంటూనే, విద్యా సంబంధిత విభాగంలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు డాక్టరేట్ రావడం బోథ్ నియోజకవర్గానికే గర్వకారణమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, బొడ్డు అరుణ్ గౌడ్, రెడ్ల కమలాకర్ రెడ్డి, వి.ఎన్. రాజేశ్వర్, బి. తులసీదాస్, పొట్టవతి శ్రీనివాస్, శివారెడ్డి, విశాల్, శ్రీధర్ బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

### పోక్సో కేసు నమోదు


జన్నారం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి) మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ యువకుడు పై పోక్సో కేసు నమోదు చేసినట్లు సిఐ రమణమూర్తి,జన్నారం ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన అనంతరం వేసవి సెలవుల నిమిత్తం




జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఉన్న బందువులైన బాబాయ్,పిన్ని ఇంటికి వచ్చింది. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన డోంగరి లక్ష్మణ్ (20) అనే వ్యక్తి బాధితురాలతో సాన్నిహిత్యం ఏర్పరచుకొని ఫోన్లో మాట్లాడుతూ బాధితురాలితో ఫోటోలు దిగి ,ఆమెను శారీరకంగా అనుభవించాలనే దురుద్దేశంతో అట్టి ఫోటోలను సోషల్ మీడియా మరియు కుటుంబ సభ్యులకు చూపిస్తానంటూ బెదిరింపులకు పాల్పడి, బాధితురాలు కుటుంబ సభ్యులు లేని సమయం చూసి బాధితురాలిని బలవంతంగా, శారీరకంగా అనుభవించాడని బాధితురాలు తన కుటుంబ సభ్యులకు విషయం తెలుపగా, బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, నిందితున్ని పట్టుకొని రిమాండ్ నిమిత్తం లక్షెట్టిపేట కోర్టులో హాజరు పరిచినట్లు సి.ఐ రమణా మూర్తి తెలిపారు.

## జన్నారం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పిట్ట రాజారావు

జన్నారం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి) భారతీయ జనతా పార్టీ జన్నారం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పిట్ట రాజారావు ను నియమిస్తున్నట్లు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్ తెలిపారు. దానికి స ంబ ంధించిన నియామక పత్రాన్ని గురువారం అ ంద జేశారు.



జన్నారం మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలో రాజారావు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, మండల అధ్యక్షులు మధుసూదన్ రావు లకు నూతన ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాజారావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. రాజారావు నియామకం పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పీఎండీడీకేవై అమల్లో గద్వాల జిల్లా ముందుండాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎండీడీకేవై (ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన) పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు.గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పథకం అమలుపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.డేటా ఆధారిత




పాలన ద్వారా జిల్లాలో అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి శాఖ తమ పనితీరును ఖచ్చితమైన గణాంకాలతో ప్రతిబింబిస్తూ,లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలను నిర్దేశిత పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు."సున్నా" నమోదు చేయకుండా, చేసిన ప్రతి పనిని డేటాలో చూపించాలని,చిన్న పురోగతి నైనా నమోదు చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.గత సంవత్సరంతో పోల్చి ప్రస్తుత పురోగతిని నమోదు చేయడం వల్ల పనితీరు మెరుగవుతుందని,ప్రతి నెల సమీక్షల ద్వారా డేటాను సరిచేసుకుంటే నివేదికలు మరింత నాణ్యతతో ఉంటాయని పేర్కొన్నారు.సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పథకం సూచికలను సమర్థవంతంగా అమలు చేస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,డీఆర్డీఓ ముషాహిదా బేగం,పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి,జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రమాణం.. అక్రిడిటేషన్‌లో పారదర్శకతకు కలెక్టర్ హామీ

### - జిల్లా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు పారదర్శకంగా జారీ చేస్తామని స్పష్టం చేశారు.




అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనకు తావు లేకుండా, నిజంగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ప్రక్రియ నిష్పక్షపాతంగా, నిబద్ధతతో కొనసాగాలని ఆమె పేర్కొన్నారు.
సమాచార శాఖ సహాయ సంచాలకులు (డీ.పీ.అర్.ఓ) శ్రీనివాస్ అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, దరఖాస్తుల పరిశీలన విధి విధానాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కాటం నాగరాజు గౌడ్, పి. రవికుమార్, యాదిలాల్, ఎన్. సతీష్ కుమార్ రెడ్డి, ఎండి రఫి, ఉమామహేశ్వర రావు, కే. భాస్కర్ రావు, చింతకాయల వెంకటేష్, భాస్కరాచారి, కే. విజయ్ పాల్గొని, అక్రిడిటేషన్ కార్డుల జారీ సమయంలో పాటించాల్సిన ప్రమాణాలు, పారదర్శకతపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. తొలి సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసిందని, త్వరలోనే రెండో సమావేశం నిర్వహించి అక్రిడిటేషన్ కార్డుల జారీపై తుది నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## అమృత్ పనులు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):
వనపర్తి పట్టణంలో అమృత్ పథకంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం ఆమె



అమృత్ పథకం కింద వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, నర్సింగాయపల్లి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని నర్సరీని కూడా ఆమె పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని అధికారులకు సూచించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మెగా జాబ్ మేళాతో మహబూబ్‌నగర్‌లో ఉద్యోగాల జాతర

### - యువతకు భారీ అవకాశాలు
### – 100కి పైగా కంపెనీలతో 10,000 మందికి ఉపాధి ఆశలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో)
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మే 1న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా యువతకు కొత్త ఆశలను నింపనుంది. రాష్ట్రంలోనే తొలి సారిగా నిర్వహిస్తున్న ఈ భారీ ఉద్యోగ మేళాలో సుమారు 100 ఐటీ, నాన్–ఐటీ, ఫార్మా తదితర కంపెనీలు పాల్గొని వివిధ అర్హతలతో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నాయి.
జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపిన వివరాల ప్రకారం, 10వ తరగతి పాస్/ఫెయిల్ నుండి బి.టెక్, ఫార్మా, ఇంటర్, డిగ్రీ, పీజీ వరకు చదివిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యువత ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 10,000 మంది నిరుద్యోగ యువతి, యువకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేళాలో పాల్గొనే అభ్యర్థులు క్యూ ఆర్ కోడ్ ద్వారా మొబైల్‌లోనే ముందస్తు నమోదు చేసుకుని నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చు. అదేవిధంగా శిల్పారామంలో ఏర్పాటు చేసే 30 రిజిస్ట్రేషన్ డెస్క్‌ల వద్ద కూడా నమోదు సదుపాయం కల్పిస్తున్నారు. మొత్తం 103 స్టాళ్లు ఏర్పాటు చేసి, కంపెనీల వివరాలను ప్లెక్సీల ద్వారా ప్రదర్శించనున్నారు.
అభ్యర్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా ఇష్టమైన కంపెనీల స్టాళ్ల వద్ద ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని, ఎంపికైన వారికి అదే రోజు సాయంత్రం నియామక ఆఫర్ లెటర్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ మేళాలో 37 స్థానిక



కంపెనీలు కూడా పాల్గొననున్నాయి.
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడల శాఖ, పరిశ్రమలు, ఐటీ శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, పశుసంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొనను న్నారు. మేళా ఏర్పాట్లను కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులతో కలిసి పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా టెంట్లు, కుర్చీలు, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే ఇంటర్నెట్ సౌకర్యం, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, పరిశ్రమల శాఖ జి.ఎం యాదయ్య,రాష్ట్ర యువజన,క్రీడల శాఖ డి.డి.శ్రీనివాస్,డి.ఎం.హెచ్ ఓ డా. కె .కృష్ణ,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్,
వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి--

### పార్టీలు ముఖ్యం కాదు పేదోడి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
### -రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):
v





## గద్వాల జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కట్టుదిట్టమైన చర్యలు

గద్వాల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదు నుంచి నిర్వహించిన




వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి యోగితా రానా,ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగితా రానా మాట్లాడుతూ,2026–27 విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 2700 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు లేని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పదో తరగతి,ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుంచి విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో మౌలిక



వసతుల అభివృద్ధికి శంకుస్థాపనలు చేయడం,విద్యార్థులు, తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు,అధికారుల భాగస్వామ్యంతో శిబిరాలు,వర్క్‌షాప్‌లు, బడిబాట వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కార్యక్రమాల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ అధ్యయనానికి గద్వాల జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ అధికారుల బృందాన్ని పంపిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఫిన్లాండ్‌లో ఐదు రోజులపాటు పలు విద్యాసంస్థలను సందర్శించిన అనుభవాలను పంచుకున్నారు.అక్కడ విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా తరగతి గదులు,పాఠశాల వాతావరణాన్ని రూపొందించినట్లు చెప్పారు.
తొమ్మిదో తరగతి తర్వాత వృత్తి విద్యకు అవకాశాలు,ప్రతి తరగతిలో ఒక ప్రధాన ఉపాధ్యాయుడు,ఇద్దరు సహాయ ఉపాధ్యాయులు ఉండడం,డిజిటల్ లెర్నింగ్‌లో భాగంగా ఏడవ తరగతి నుంచే ల్యాప్‌టాప్‌లు అందించడం వంటి అంశాలు ప్రత్యేకంగా ఉన్నాయని వివరించారు.విద్యార్థులు తమ మాతృభాషతో పాటు జర్మన్,ఆంగ్ల భాషలను కూడా అభ్యసిస్తున్నారని తెలిపారు.ఫిన్లాండ్ విద్యా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఇఓ విజయలక్ష్మి , సెక్టోరియల్ అధికారి మైఖేల్,టిజి ఈడబ్ల్యూఐడిసి ఏఈలు మోహన్ రెడ్డి,ఆజాం తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు - డ్రైవర్‌కు 7 రోజుల జైలు శిక్ష

### - తనిఖీల్లో 5 మంది పట్టుబడి జరిమానాలు
### – ట్రాఫిక్ పోలీసుల హెచ్చరికలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో)
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఒక డ్రైవర్‌కు 7 రోజుల జైలు శిక్ష విధించబడింది.
జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి



నేతృత్వంలో మొత్తం 5 మందిని గుర్తించారు. వీరిని సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఆర్.శశిధర్ ఎదుట హాజరుపరచగా, నలుగురు ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించారు.
అధిక మోతాదులో మద్యం సేవించి డీసీఎం వాహనం నడిపిన డ్రైవర్‌కు గౌరవ న్యాయమూర్తి 7 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా భారీ వాహన డ్రైవర్లు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## బాలికల సాధికారతకు 'స్నేహ సమ్మర్ క్యాంప్స్'

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):
బాలికల సాధికారత, ఆరోగ్యం, విద్య, భద్రత, ఆర్థిక నిర్వహణ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించేలా 'స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్స్'ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో మే 2 నుంచి జూన్ 11 వరకు నిర్వహించనున్న కిశోర బాలికల 'స్నేహ సమ్మర్ క్యాంప్స్'పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ క్యాంప్ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. బాలికల సాధికారతకు తోడు ఆరోగ్యం, విద్య, భద్రత, ఆర్థిక నిర్వహణ అంశాలపై ప్రతి కార్యక్రమాన్ని సమగ్రంగా రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రత్యేకంగా బాల్య వివాహాల నివారణ, అనీమియా నివారణ, సైబర్ భద్రత, విద్యా కొనసాగింపు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి తేదీకి అనుగుణంగా బాధ్యతలు స్వీకరించి లక్ష్యిత ఫలితాలు సాధించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో ఉమాదేవి, డీడబ్ల్యూఓ సుధారాణి, డీఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులకు స్వీయ గణన తప్పనిసరి: అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):
జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్)లో పాల్గొని తమ వివరాలను నమోదు చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం ఆయన 2027 జనగణనలో భాగంగా స్వీయ గణన కార్యక్రమంపై పోలీస్,




హెల్త్, డీఆర్‌డీఓ, డీడబ్ల్యూఓ తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుంచి ప్రారంభమైన స్వీయ గణన ప్రక్రియ మే 10 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 2000 మంది అధికారులు తమ స్వీయ గణన పూర్తి చేసినట్లు పేర్కొంటూ, మిగిలిన సిబ్బంది కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని జనగణన పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేయాలని కోరారు. స్వీయ గణన ద్వారా ఖచ్చితమైన సమాచారం సేకరణ సాధ్యమవుతుందని, అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ ఉమాదేవి, సీపీఓ హరికృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో కాంగ్రెస్ నేతలు హాజర్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:
కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండలం సాసనులు గ్రామపంచాయతీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ఇతర నాయకులతో కలిసి హాజరై లబ్ధిదారులకు



శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం కొనసాగగా,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ సేవలు మరువలేనివి

### -అడిషనల్ కలెక్టర్ పదవి విరమణ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు
### -అడిషనల్ కలెక్టర్ పదవి విరమణ సందర్భంగా గద్వాల జిల్లా ప్రజలు నాయకులు భావోద్వేగానికి గురయ్యారు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:
జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ పదవి విరమణ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అడిషనల్ కలెక్టర్ ని సన్మానించడం జరిగింది.అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ యొక్క
తన సేవా కాలంలో గద్వాల జిల్లా అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే ప్రశంసించారు.ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. అడిషనల్ కలెక్టర్ యొక్క పదవి విరమణ సందర్భంగా చాలా మంది నాయకులు ప్రజలు భావోద్వేగానికి గురవుతున్నారు అని మీ సేవలు ఈ జిల్లా ప్రజలు నాయకులు ఎప్పుడూ మర్చిపోరని తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,తనకు అందిన సహకారం వల్లే సేవలను సమర్థవంతంగా అందించగలిగానని, జిల్లాపై తనకున్న అనుబంధం ఎప్పటికీ నిలిచి వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,జిల్లా కాంగ్రెస్ నాయకులు,తాలూకా కాంగ్రెస్ నాయకులు,ఆయా మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు,ఆయా గ్రామాల సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది, ప్రజలు పాల్గొని లక్ష్మీనారాయణ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టరేట్ లో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు, ఉద్యోగుల కోసం వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు.



గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ( డిఆర్డిఏ ), తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా కలెక్టరేట్ లో ప్రజలు, ఉద్యోగుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చలివేంద్రంలో చల్లని నీటితో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఆర్డీవో లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస స్వామి, టీజీవో నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులుఉన్నత శిఖరాలను అధిరోహించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి): విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ



మార్కులు సాధించిన జిల్లాలోని తొమ్మిది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బాలుర విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.మడికొండ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. అలేఖ్య 571 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం సాధించగా, కలెక్టర్ ఆమెకు శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల పదో తరగతి ఫలితాలు, ఉత్తీర్ణత శాతం వంటి వివరాలను జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి ఉమామహేశ్వరి మరియు పాఠశాలల ప్రిన్సిపాల్లు కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, ఇదే ఉత్సాహంతో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మత్స్యగిరి స్వామి కళ్యాణం,

శాయంపేట ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి : మండల కేంద్రంలో అతి పురాతనమైన ఆరు శతాబ్దాలు చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భూదేవి శ్రీదేవి లతో శ్రీ మత్స్యగిరి స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి దంపతులు గ్రామ సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ దంపతులు తమ తమ ఇంటి నుంచి పట్టు వస్త్రాలను తలంబ్రాలను మంగళ వాయిద్యాల మధ్య తీసుకొని వచ్చి స్వామివారికి సమర్పించారు. పుస్తె మట్టెలను మట్టలను



వంగల పరమేశ్వర్ స్వామి వారికి అందజేసినారు. వేదమంత్రాల మధ్య యాగ్నీకులు కాటూరి శ్రవణాచార్యులు ఆరుట్ల కృష్ణమాచారి స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. కళ్యాణ అనంతరం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సైనా రెడ్డి కృపాకర్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందగట్ల కోటేశ్వరరావు సామల సూర్య ప్రకాష్ మంత్రి రాజు అనుకారి అశోక్ మార్త సుమన్ జిందం మాధవ్ కంబత్తుల ప్రకాష్ రాయరాకుల సుమన్ నడిగోట్టు రాజమౌళి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామలింగేశ్వర శివాలయానికి భారీ విరాళం,

శాయంపేట ఫిబ్రవరి 30 ప్రజా జ్యోతి: మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో అతి పురాతన రామలింగేశ్వర శివాలయం పునర్నిర్మాణం కోసం కొప్పుల వాస్తవ్యులు వంగాల నారాయణరెడ్డి రమాదేవి దంపతులను సింగారం గ్రామ పెద్దలు కలవగా తొలిరోజు తమ వంతు చందాగా ఒక లక్ష పదకొండు వేల 116 రూపాయలను



విరాళంగా అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

# మే 5న ఉద్యోగుల సామూహిక నిరాహార దీక్ష

కలెక్టరేట్ ఎదుట జేఏసీ పిలుపు

పెండింగ్ సమస్యల పరిష్కారానికి డిమాండ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి): ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం మే 5న సామూహిక నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్, రాష్ట్ర కో-చైర్మన్ లింగారెడ్డి, కన్వీనర్ ఆకవరపు శ్రీనివాస కుమార్, అదనపు కార్యదర్శి ఎం. తిరుపతి రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాస్య నాయక్ తదితరులు జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయ్ కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పి.ఆర్.సి, పెండింగ్ బిల్లులు, ఆరోగ్య రక్షణ పథకం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని



డిమాండ్ చేశారు.
రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మే 5న భారీ స్థాయిలో నిరాహార దీక్ష నిర్వహించి ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు పెండెం రాజు, బైరి సోమయ్య, కట్కూరి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కోడెం రవి ప్రకాష్, పుల్లూరు వేణుగోపాల్, అన్వర్, పనికల రాజేష్, శ్యామ్ సుందర్, రాజేష్ ఖన్నా, భగవాన్ రెడ్డి, అశోక్, వెంకన్న, ఉదయ భాస్కర్, సారంగపాణి, రాజ్ కుమార్, అనుప్, చంద్రశేఖర్, గోపికృష్ణ, రమేష్, ప్రవీణ్, ప్రణయ్, పృద్వి, రఘు, నాగరాణి, గ్రేస్, ఉమ్మకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ లో ఘనంగా ప్రొఫెసర్ కె. శివాని పదవీ విరమణ వేడుక

హసన్ పర్తి,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): కాకతీయ సాంకేతిక శాస్త్ర విద్యాసంస్థ వరంగల్‌లో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ మరియు కొలమాన యంత్రాల ఇంజినీరింగ్ విభాగానికి



చెందిన ప్రముఖ అధ్యాపకురాలు డాక్టర్ కె. శివాని పదవీ విరమణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థ ప్రాంగణంలోని రజతోత్సవ సభా మందిరంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కె. శివాని మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో విశిష్ట సేవలందించారని కొనియాడారు. విద్యా వ్యవహారాల అధికారి, విభాగాధిపతి, ఇతర కళాశాల ప్రధానాచార్యురాలు, వసతి గృహాల పర్యవేక్షకురాలు వంటి పలు బాధ్యతల్లో ఆమె సమర్థవంతంగా పనిచేశారని అన్నారు. ఏ బాధ్యతలో ఉన్నా క్రమశిక్షణ, సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వర్తించడం ఆమె ప్రత్యేకతగా పేర్కొన్నారు.
ఆమెకు ఉన్న మానవతా విలువలు, మహిళా సాధికారతకు చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం, నైతిక విలువల్లో దృఢత్వం, సంస్థ పట్ల విధేయతతో ఆమె సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థ యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆమె అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, విద్యా వ్యవహారాల అధికారి ప్రొఫెసర్ యస్. నర్సింహారెడ్డి, విభాగాధిపతి డాక్టర్ ఎం. రఘురామ్, సిబ్బంది సంఘం ప్రతినిధులు, అధ్యాపకుల సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, వందలాది మంది అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

శాయంపేట ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి: తహరాపూర్ గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన తన కుమారుడు తిరుపతి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రామ ఉపసర్పంచ్ రావుల శ్రీనివాస్ వార్డ్ మెంబర్లు యెన్నం కనకా రెడ్డి, చందనాల సునీల్ తక్కల్ల రమ్యకృష్ణ కొమ్ముల అమృత తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థులుగా గెలుపొందామని తెలిపారు. ఏప్రిల్ రెండవ తేదీ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ జరిగినట్లు తెలిపారు. సమావేశంలో గ్రామాభివృద్ధి గురించి చర్చ జరుగుతుంటే సర్పంచ్ సరోజన కుమారుడు అల్లుడు కొంతమంది మహిళ వార్డు సభ్యుల భర్తలు జోక్యం చేసుకోవడంతో సమావేశం గందరగోళంగా మారిందని పేర్కొన్నారు. చర్చ జరుగుతున్న సమయంలో గొడవ చేయవద్దని మర్యాదపూర్వకంగా బయటకు పోండి చర్చ అనంతరం మీకు తెలియజేస్తాం అని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ కుమారుడు అసహనం వ్యక్తం చేస్తు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచికి తప్ప ఎవరికి కూర్చోవడానికి కుర్చీలు ఉండకూడదని సెక్రటరీ అజయ్ కి చెప్పి కుర్చీలు తీసి వేయించారని ఆరోపించారు. చందనాల సునీల్ ను టార్గెట్ చేసి పరుష పదజాలంతో దూషిస్తూ అతనిపై దాడి చేశారని తెలిపారు. ఈ విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని



తెలిపారు. వారు తప్పుడు పనులు చేస్తూ వాటిని కప్పిపుచ్చుకోవడానికి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అంటే వారికి గౌరవం లేదని అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సర్పంచ్ తో మేము ఎలాంటి సంతకాలు చేయించలేదని అన్నారు. ఆమెను సర్పంచ్ పదవి నుండి తొలగించాలని దురుద్దేశం మాకు లేదని స్పష్టం చేశారు. ఆమెకు చదువు రాదని హేళన చేసిన సందర్భాలు లేవని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం మేము కూడా కట్టుబడి ఉన్నామని తెలిపారు. మాకు ఎదురు చెప్పొద్దు, మేము చెప్పేదే వేదం అనే ధోరణితో సర్పంచ్ కుమారుడు అల్లుడు షాడో గా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొంతమంది దుష్టశక్తుల వల్ల అనర్థాలు జరుగుతున్నాయని అన్నారు. భూపాలపల్లి శాసనసభ్యుల గౌరవంతో గ్రామాభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సామరస్యంగా పరిష్కరించాలని కోరారు.

# కొనుగోలు ప్రక్రియ, రవాణా నిర్వహణ సరిగా ఉండాలి అన్ని రకాల మౌలిక వసతులు ఉండాలి

వేసవి ఎండల నేపథ్యంలో జాగ్రత్త లు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) : జిల్లాలో ఏర్పాటు చేసిన 234 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని, ఇందుకు వ్యవసాయ, సివిల్ సప్లై, తదితర శాఖల అధికారులు సమన్వయముగా పని చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట, జనగాం మండలం శామీర్ పేట్ లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు అయిన ధాన్యం సెంటర్ లో ఉండకూడదని ఏ రోజూ కారోజు ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. కాంటకి ఒక బ్యాచ్, లోడ్ చేసేందుకు ఒక బ్యాచ్ సిబ్బందిని పెట్టుకొని వెంట వెంటనే ధాన్యం కొనుగోలు, రవాణా అయ్యేలా చూడాలన్నారు. ప్రతీ సెంటర్ కి రవాణా కోసం వెహికిల్ ని కేటాయించామని, లోడింగ్, అన్లోడింగ్ ఆలస్యం జరగకూడదన్నారు. అలాగే గొనె సంచులు కూడా సరిపడా ఉన్నాయని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగడంలో నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ధాన్యం కొనుగోలు, రవాణాకి సంబంధించి ఏ సమస్య అయిన తమ దృష్టికి వెంటనే తీసుకరావాలన్నారు. ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా ఈసారి ఎక్కువ సెంటర్ లను ఐకేపీ కె ఇవ్వడం జరిగిందని, రికార్డ్ స్థాయిలో మహిళా సంఘాల సభ్యులు ధాన్యాన్ని కొనుగోలు చేసి మహిళలు అన్నింట్లో ముందంజలో ఉంటారని నిరూపించి ఆదర్శం గా నిలవాలన్నారు. వేసవి ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉందని కేంద్ర నిర్వాహకులు వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే రైతులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం



కొనుగోలు కేంద్రాలతో పాటు బచ్చన్నపేట మండలం చిన్నరామెంచర్ల గ్రామంలో ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ ని కూడా కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించి పెట్రోల్, డీజిల్ నిల్వలను పరిశీలించారు. రిజిస్టర్ లో ఎంత ఉంది, స్టోరేజ్ ట్యాంక్ లో ఎంత ఉంది అని స్కేల్ తో పరిశీలించారు. సరిపడా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ గుర్తించి, ఇలాగే మెయింటైన్ చేయాలని, దానితో పాటు సీసీ టీవీ ఫుటేజ్ జాగ్రత్త పరచాలని, ఫైర్ కి సంబంధించి సరైన రీతిలో నియమాలను పాటించాలన్నారు.

# వడ్ల కొనుగోలు నిలిచిపోవడంతో రైతుల ఇబ్బందులు.

ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు.

వర్ధన్నపేట, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి. వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు ప్రభుత్వ కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశానుసారం,





గత ఐదు రోజుల క్రితం పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ప్రారంభించారు. అయితే కేంద్రం ప్రారంభమై రోజులు గడిచినా ఇప్పటికీ వడ్ల కొనుగోలు జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే స్పందించి వడ్ల కొనుగోలు ప్రారంభించాలన్నారు. లేనిపక్షంలో పార్టీ తరఫున ధర్నా, రాస్తారోకో వంటి ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి యాదవ్, గుజ్జ వీరరాఘవ రావు, తిరుపతి సురేష్, తుమ్మల అరుణ-శ్రీధర్, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, మాజీ ఎంపీటీసీ వసంత్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, నాయకులు ఎలికట్టే యాకయ్య, పిట్టల రాజు, కర్ర వెంకట్ రెడ్డి, కంజర్ల మహేష్, సిలివేరు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాంచారమ్మ జాతర...

- వేలాదిగా తరలి రానున్న భక్తులు
- విఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

వెంకటాపూర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): కోరిన కోరికలు తీర్చే తల్లిగా, భక్తులకు కొంగుబంగారంగా నిలిచే నాంచారమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైశాఖ శుద్ధ పౌర్ణమి శుక్రవారం రోజున జాతర వైభవంగా నిర్వహించేందుకు ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతితో పాటు ఎరుకల సంఘాల నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.రంగులు వేయించడంతోపాటు, భక్తులకు సౌకర్యాలు కల్పించేలా అధికారులతో మాట్లాడి కావలసిన ఏర్పాట్లను చేయించారు.
విఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..
గత సంవత్సరం మాజీ సీఎం కేసిఆర్ కుమార్తె కవిత నాంచారమ్మ జాతరకు వచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈసారి కొత్తగా పార్టీ పెట్టిన కవిత మరోసారి జాతరకు






వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, అధికారులు సైతం జాతరకు వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.దీంతో విఐపిల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు.
– వేలాదిగా తరలిరానున్న భక్తులు...
తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ తో పాటు మహారాష్ట్ర,చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి ఎరుకల కులస్తులు వచ్చి నాంచారమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు.వీరితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా,ఇతర జిల్లాల నుండి వేలాదిగా భక్తులు,ఎరుకల కులస్తులు తరలివస్తారు.వీరి కోసం ఇప్పటికే తాగునీటి వసతి,రోడ్డు సౌకర్యం,ఎండ దెబ్బ తగలకుండా టెంట్లు, వైద్య సౌకర్యం,ఇతర ఏర్పాట్లు చేపట్టారు.ఎరుకల కులస్తులు కొందరు ఏకలవ్యుని వేషధారణ, నాంచారమ్మ వేషధారణలతో సందడి చేయనున్నారు. దీంతో రామానుజాపూర్ గ్రామ పరిసరాలు ఆధ్యాత్మికతతో పాటు భక్తి పారవశ్యంతో ఉప్పొంగన్నాయి.

# హేమాచలంలో సుదర్శన హోమం

మంగపేట ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి: మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నాల్గవ రోజు ప్రత్యేక పూజల అనంతరం సుదర్శన హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ తదితరుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం



ఉ,,8గం,,లకు రమా సత్యనారాయణ స్వామి స్నపనం, చతుస్థానార్చన, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి, సాయంత్రం సా..6గం. నుండి 8గం..వరకు ఎదుర్కోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డిఓ ఎన్.వెంకటేష్, తహశీల్దార్ తోట రవీందర్, మంగపేట ఎస్ఐ టీ.వి.ఆర్ సూరి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు కురవి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ, ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన పీఎం శ్రీ మర్రిగూడ మోడల్ స్కూల్

మర్రిగూడ, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): బుధవారం రోజు విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో పీఎం శ్రీ మోడల్


ఇడం సంజయ్ కుమార్


బోయపల్లి మహేశ్వరి

స్కూల్ మర్రిగూడ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వంతో ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు: ఇడం సంజయ్ కుమార్ – 523 మార్కులు, బోయపల్లి మహేశ్వరి – 523 మార్కులు, నడుంపల్లి కావ్య – 517 మార్కులు, రమావత్ చాతుర్య – 515 మార్కులు విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలకు ప్రతిబింబంగా నిలిచాయని ఆయన తెలిపారు.

## 10వ,తరగతి ఫలితాలలో 583మార్కులతో యాదాద్రి భువనగిరి జిల్లా టాపర్ గా నిలిచిన రుహీన జరీన్

### అభినందించిన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల


భువనగిరి,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): 10వ,తరగతి ఫలితాలలో,భువనగిరి,పట్టణం లోని మదర్ తెరిసా పాఠశాల కు చెందిన విద్యార్థిని రుహీనా జరీన్ 583,మార్కులు సాధించి యాదాద్రి భువనగిరి జిల్లా లో,అగ్ర స్థానం లో టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ ప్రస్తుత మున్సిపాలిటీ వైస్ చైర్మన్,పోతం శెట్టి మంజుల పూలబొకే,అందజేసి,



శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి హార్దిక శుభా కాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,10వ తరగతి ఫలితాలలో ఇంత అసాధారణ ఫలితాలు సాధించడం చాలా గొప్ప విషయమని మన యాదాద్రి జిల్లా కే గర్వ,కారణమని అన్నారు. విద్యార్థుల తొ దీటుగా పోటీ పడి ఇంతటి ప్రతిభ కనబర్చి 600 మార్కులకు 583మార్కులు సాధించడం మాములు విషయం కాదని భవిష్యత్ లో ఇంకా అనేక ర్యాంకులు సాధించి ఉన్నత స్థానం లో ఉండాలని ఆకాంక్షించారు అలాగే ప్రతి ఒక్క విద్యార్థి రుహీన జరీన్ ను ఆదర్శంగా తీసుకొని, చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు.భవిష్యత్ లో విద్యార్థినికి,మేము అండగా ఉంటామని తెలిపారు.అలాగే యాదాద్రి జిల్లా వైద్యశాఖ లో,ఉద్యోగం చేసే స్టాటస్టికల్ అధికారి అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారూఖీ,మాట్లాడుతూ మా తమ్ముడు హరూన్ షరీఫ్ కూతురు 10వ తరగతి ఫలితాలలో,యాదాద్రి జిల్లా టాపర్ గా రావడం మాకు చాలా,సంతోషం గా ఉందని అన్నారు.భవిష్యత్ లో ఆమెను,డాక్టర్ చేసి నిరు పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేసే విధంగా ప్రోత్సహిస్తామని అన్నారు.ఇంతటి మార్కులు వచ్చేలా ప్రోత్సహించిన మదర్ తెరిసా పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమం లో విద్యార్థిని తండ్రి హరూన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తయిన స్పీడ్ బ్రేకర్ తో వాహన దారుల ఇబ్బందులు !

మోత్కూరు, జనవరి 30 (ప్రజా జ్యోతి): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీ నుండి అంగడి బజార్ కు వచ్చే రహదారిపై నిర్మించిన స్పీడ్ బ్రేకర్ తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ స్పీడ్ బ్రేకర్ అత్యంత ఎత్తుగా



నిర్మించడంతో ద్విచక్ర వాహనాలకు, కార్లకు కింద తగులుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దారి వెంట నియో స్పోర్ట్స్ క్లబ్, పాఠశాల, రెండు ఫంక్షన్ హాల్ లు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో ఎత్తైన ఈ స్పీడ్ బ్రేకర్ తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు ఎరువుల కేంద్రం వద్ద ఎరువుల బస్తాను ద్విచక్ర వాహనం పై పెట్టుకొని వచ్చే క్రమంలో ఈ ఎత్తైన స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనాన్ని పూర్తిగా స్లో చేసి మళ్లీ ముందుకు తీసుకెళ్లాలంటే గేరు మార్చే క్రమంలో వాహనాలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లిన ఇదే పరిస్థితి కలుగుతుంది. కొత్తవారికి ఈ స్పీడ్ బ్రేకర్ రాత్రివేళల్లో కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి ఈ స్పీడ్ బ్రేకర్ ను పూర్తిగా తొలగించాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, వాహన దారులు ప్రమాదాల భారిన పడకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యపాన నిషేధానికి గ్రామస్తుల తీర్మానం

నాంపల్లి, ఏప్రిల్ ,30(ప్రజా జ్యోతి): మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సాధారణ గ్రామసభ సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించినారు. గ్రామంలోని బెల్టు షాపులు మరియు నాటుసారాయి దుకాణాలు నిర్మూలన చేయాలనీ గ్రామ ప్రజల సమక్షంలో తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకులు మద్యానికి బానిసలవుతున్నట్లు తెలిపారు. పలువురు రోగాలు, ప్రమాదాల భారిన పడుతున్నట్లు వెల్లడించారు.నాటుసారా, మద్యం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మండి పడ్డారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా మద్యం మరియు నాటుసారాయి అమ్మితే రూ. 25 వేల జరిమానా ముదిస్తున్నప్పుడు పాలకవర్గం తీర్మానించింది. అదేవిదంగా మద్యం అమ్మేవారిని పట్టించినందుకు గాను రూ.5 వేల బహుమతిని ప్రకటించారు. సోమవారం నుండి గ్రామంలో పూర్తిగా బెల్టు షాపులు మరియు నాటుసారాయి నిర్మూలన చేసి గ్రామ అభివృద్ధికి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు మరియు బెల్టు షాపుల నిర్వహాకులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జల యాదగిరిరెడ్డి,వార్డు మెంబెర్స్ గొడ్డటి ఈదమ్మ, గొడ్డటి ముత్యాలి,చెన్నోజు గోవిందమ్మ, కనకటి శేఖర్,పల్లెటి వినోద్,సెక్రటరీ శంకర్ గ్రామ సంబంధిత అధికారులు మరియు గ్రామ సిబ్బంది,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల మొదటి, రెండవ స్థానాల్లో గాంధీజీ విద్యార్థులు

### మండల టాపర్లకు ఘన సన్మానం

నాంపల్లి,ఏప్రిల్,30(ప్రజా జ్యోతి): బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి గాంధీజీ పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు..600



మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పాఠశాలకు చెందిన కర్నాటి భువన 567,వల్లపు శ్రీజ 567 ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకు మరియు మారపాకుల జశ్విత 562 మార్కులు మండల రెండవ ర్యాంక్ సాధించి గాంధీజీ విద్యార్థులు సత్తా చాటారు. 51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, 51మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి,100 శాతం ఫలితాలను సాధించారు. మండల ప్రథమ స్థానంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతిభలో కొదవలేదని , మట్టిలో మాణిక్యాలు అని నిరూపించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెంటో అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ సామల వెంకటేశం, ఉపాధ్యాయులు నీరజ, రమేష్, రాజ్ కుమార్, కుమారస్వామి, లింగస్వామి, రవీందర్, దేవేంద్రమణి, శివ,శిరీష, నాగరాజు, వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత

**కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఫలితాలు**

**హనోక్,జశ్వంత్‌లు పదో తరగతి ఫలితాల్లో టాప్ స్కోర్లు.**

**క్రమశిక్షణ,కృషితోనే అద్భుత ఫలితాలు సాధ్యమైంది ప్రిన్సిపాల్ రవికుమార్.**

**107 మందికి 500 పైగా మార్కులు**

నాగార్జున సాగర్,ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి: ప్రభుత్వ గురుకులాలు అంటే కేవలం ఉచిత విద్య మాత్రమే కాదు,అత్యున్నత ప్రమాణాలకు మారుపేరు అని నేడు మా



విద్యార్థులు నిరూపించారని నాగార్జున సాగర్ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు,బుధవారం తెలంగాణ పదో తరగతి ఫలితాలలో సాగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు వందకి 100% ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థుల నిర్దేశించి ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో మాట్లాడారు పాఠశాలలో 130 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు వెళ్తే,ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా వంద శాతం మంది పాస్ అవ్వడం అనేది మా సమిష్టి కృషికి నిదర్శనం.107 మంది విద్యార్థులు 500 మార్కుల సాధించడం అనేది పాఠశాలకు ఒక గొప్ప విజయం గా భావిస్తున్నాము. ఇందులో 600 మార్కులకు గాను,టి.హనోక్ 567,ల మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు,అలాగే,మామిడి జస్వంత్ 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు,వారు సాధించిన ఈ ఉత్తమ ఫలితాలు మా మిగతా విద్యార్థు లకు దిక్సూచిలా మారుతాయి.మా విద్యార్థులు నిరూపించింది ఒక్కటే——వసతులు ముఖ్యం కాదు,చదవాలనే పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా ముద్దాడవచ్చు,ఈ క్రెడిట్ అంతా నా ఉపాధ్యాయ బృందానికే దక్కుతుంది.ఒక ప్రిన్సిపాల్‌గా నేను ప్రణాళికలు ఇస్తే,వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి,ప్రతి విద్యార్థిని కంటికి రెప్పలా కాపాడి తీర్చిదిద్దింది వారే.చదువులో వెనుకబడిన పిల్లలను ప్రత్యేకంగా గుర్తించి, వారికి అర్థమయ్యే రీతిలో బోధించి,నేడు వారి ముఖాల్లో కూడా చిరునవ్వులు చూడటం మాకు గర్వకారణంగా ఉంది. సెక్రటరీ శ్రీ సైదులు,ఆర్.సి.ఓ స్వప్న, అందించిన సహకారం మరువలేనిది.అలాగే పిల్లల ప్రతిభను గుర్తించి మాపై నమ్మకంతో పంపిన తల్లిదండ్రులందరికీ నా కృతజ్ఞతలు. మీ నమ్మకాన్ని మా విద్యార్థులు వమ్ము చేయలేదు.భవిష్యత్తులో కూడా వీరు ఉన్నత విద్యను అభ్యసించి,దేశానికి మంచి పేరు తీసుకురావాలి.నాగార్జున సాగర్ పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టిన నా విద్యార్థులందరికీ మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అని ఆయన పేర్కొన్నారు.

## భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు !

మోత్కూరు, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్.ఆర్.ఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచారు. విజేతలకు హైదరాబాదులోని శిల్పకళా వేదిక ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డులు నిర్వాహకులు అందజేసినట్లు





పాఠశాల డైరెక్టర్లు మలిపెద్ది రాజిరెడ్డి, మల్లిపెద్ది శివానీలు గురువారం విలేకరులకు తెలిపారు. ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులు జి మోక్షిత 9వ తరగతి, పి లోకేష్ 8వ తరగతి , పి హర్షిత ఏడవ తరగతి, పి పూజిత ఆరవ తరగతి , ఎం. మాన్విక్ రెడ్డి మూడవ తరగతి విద్యార్థులు స్టేట్ టాపర్లుగా నిలిచారు. అదే విధంగా జిల్లా టాపర్లుగా బీ లిఖిత 9వ తరగతి, పి వైష్ణవి 8వ తరగతి, ఏ అర్జున్ ఏడవ తరగతి, ఎన్. రోసి గ్రేసీ ఆరవ తరగతి, గాదెనబోయిన సాయి నక్షత్ర 5వ తరగతి, ఎం అక్షిత్ రెడ్డి ఐదవ తరగతి , జీ సాన్విక నాలుగవ తరగతి, బి శ్రేయాన్స్ మూడవ తరగతి, ఎన్ ఆదిత్య రెండవ తరగతి, ఎం విజ్ఞారెడ్డి ఒకటో తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు. డిస్టిక్ కన్సోలేషన్ టాపర్లుగా సిహెచ్ శ్రీహర్షిని, కే జస్వంత్ రెడ్డి, జే హర్షవర్ధన్, డి సాత్విని , ఈ. లాస్య, జె .సాయి నిఖిల్, ఏ విక్రం రెడ్డి, టీ అలేఖ్య, బి అభిరామ్, కే గోపీనాథన్ రెడ్డి అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు పాఠశాల డైరెక్టర్లు రాజిరెడ్డి శివానిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సీతక్క, ఎన్ఐటి రాయపూర్ డైరెక్టర్ రమణారావు తదితరులు హాజరయ్యారు. శ్రీ రామానుజ ఫౌండేషన్ ప్రెసిడెంట్ తుమ్మ అమరేష్, డాక్టర్ ఎలమంచిలి జగదీష్ బాబు, చిరంజీవి శ్రేయాన్స్ మురళీకృష్ణ, సామాజిక కార్యకర్త అన్నం శ్రీనివాస్, ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మాణం: ఎమ్మెల్యే బాలు నాయక్

### రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

మల్లేపల్లి,ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి) : కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో



20 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు–భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్తో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంటుంది అదే రేపటి తరం తలరాతను మార్చుతుంది. విద్యతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యం అని అన్నారు.అలాగే దేవరకొండలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కూల్ భవిష్యత్తు తరాలకు గేమ్‌చేంజర్‌గా నిలుస్తుంది అని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు మా లక్ష్యం అని స్పష్టం చేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే నివసించే విధంగా ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఇక ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.దేవరకొండ ఆసుపత్రిని 100 పడకల నుంచి 200 పడకలుగా విస్తరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,విద్యారంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు.అలాగే యంగ్ ఇండియా స్కూల్స్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో పెద్ద మార్పుకు నాంది పలుకుతాయి అని



పేర్కొన్నారు.పనులు వేగంగా పూర్తి కావడానికి ప్రతి 15 రోజులకు నిధులు విడుదల చేస్తున్నాం అని అన్నారు.విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచి మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నాం అని వివరించారు.అలాగే ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకునే విధానం అమలు చేస్తున్నాం అని తెలిపారు.గ్రామీణ రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజల ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించడంపై ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఇదే సందర్భంగా కొండమల్లేపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కోల్ ముంతల్ పహాడ్ సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్ తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయిలో వన్నెల్ (బి) విద్యార్థుల ప్రతిభ



ప్రజా జ్యోతి,బాల్కొండ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పలితాలలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో బాల్కొండ మండల స్థాయిలో వన్నెల్ (బి) ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రత్యూష 537/600 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వినోద భూమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## శుభ కార్యాయాలకు నిలయం శ్రీ నిమిషంబ దేవి ఆలయం

- శ్రీ నిమిషంబ సన్నిధిలో మొదటి వివాహం







ప్రజా జ్యోతి, బాల్కొండ : అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ, వల్లకొండ, ఏ బాల్కొండ అనే గ్రామంలో శ్రీ నిమిషంబ "పంచ లోహ విగ్రహం 524 సంవత్సరాలనుండి "పూర్వం నుండే నిత్య నైవేద్య పూజలు అందుకుంటూఉంది. ఈ ఆలయంలో మొట్ట మొదటి వివాహం తేదీ 30 తేదీ వైశాఖ శుద్ధ చతుర్ధశి గురువారం ఉదయం 11:10 లకు వివాహం జరుగటం విశేషం. ఇందుకు సంబదించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాదు జిల్లా భీంగల్ కు చెందిన బ్రహ్మ రౌతు సుజాత,రాధాకిషన్ కుమారుడు బి.తరుణ్ కుమార్ వర్మ,ఆర్మూర్ కు చెందిన నాంపల్లి మౌనిక, విజయ్ కుమార్ దత్త పుత్రిక తో వివాహశీ కన్నుల నిండుగా జరిగింది. ఈ వివాహంలో నిజామాబాదు, నిర్మల్, ఆదిలాబాద్,మెదక్,జగిత్యాల నుండి భక్తులు హాజరైనారు. పెళ్లి పెద్దలుగా బాల్కొండ చౌదరి బ్రహ్మ రౌతు గంగాధర్,అమ్మ ఆలయ సేవకు లైన బి.ఆర్. నర్సింగ్ రావు, బి, చిన్న గంగాధర్,బి. గోపి, జనార్ధన్ (వెంకమ్మ )బి. జగదీశ్వర్, బి. రాహుల్,బి.లింబెష్,బి.నరేష్, బి.కమల్, బి.మనోజ్, బి.నితిన్,మరియు బి.సత్యనారా యణ,ఆర్మూర్ నుండి నాంపల్లి నర్సయ్యా,నాంపల్లి విజయ్ కుమార్,తో పాటు పెళ్ళికి హాజరైన అతిథులందరు వదు వరుల్ని ఆశీర్వదించారు.

## సాంకేతిక సమస్యలతో మొరాయించిన ఎలక్ట్రికల్ బస్సు

- మండుటెండలో ప్రయాణికుల ఇబ్బందులు



బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి నిజాంబాద్ నుండి బాన్సువాడ వైపు ప్రయాణిస్తున్న ఎలక్ట్రికల్ బస్సు వర్ని సమీపంలో సాంకేతిక సమస్యల కారణంగా రోడ్డుపై మొరాయించింది. ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం మండుటెండలో బస్సు అకస్మాత్తుగా ఆగిపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి అక్కడే నిలిచిపోయారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడంతో వారి పరిస్థితి మరింత కష్టంగా మారింది. సాంకేతిక లోపాన్ని సరిచేయడానికి సిబ్బంది ప్రయత్నించినప్పటికీ, బస్సు వెంటనే కదలలేదు. దీంతో కొంతమంది ప్రయాణికులు ప్రత్యామ్నాయ వాహనాలను ఆశ్రయించగా, మరికొందరు సహాయం కోసం ఎదురు చూశారు. ఈ ఘటనతో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉ ంచుకొని బస్సుల సాంకేతిక పరిస్థితిని తరచుగా పరిశీలించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పది ఫలితాల్లో ఉత్తమ

## ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సన్మానం



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 574 మార్కులు సాధించి నాగిరెడ్డిపేట్ మండలంలోనే మొదటి స్థానంలో నిలిచిన రంగి శ్రీదీప్ ను గురువారం బీజేపీ నాయకురాలు కొండా మీరతాయి,బీజేపీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో మంచి చదువులు చదివి, ఉన్నత స్థానంలో స్థిరపడాలని, తల్లిదండ్రులకు, గురువులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని,రాబోయే రోజుల్లో నేను అండగా ఉంటానని ధీమా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి ఫలితాలలో జిల్లాస్థాయిలో

## మంచి మార్కులు సాధించిన వీక్షణ రెడ్డి




కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 30. (ప్రజాజ్యోతి) పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆర్ఆర్ స్కూల్ విద్యార్థిని టి. వీక్షణ రెడ్డి 577 మార్కులు సాధించి అత్యుత్తమైన ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించింది. మరియు శ్రీ మేధా 569, పృథ్విజ 566, ఎం.డి. సుఫియాన్ 563, ఎస్ లక్ష్మి నివాస్ రెడ్డి 561, మార్కులు సాధించినందుకు, ప్రతిభను కనబరిచినందుకు విద్యార్థులను ఆర్ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ టీ.నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. మండలంలో విద్య ప్రమాణాలు మెరుగుపడతాయని భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, అలాగే తమ విద్యా సంస్థలు అనుభవం అంకితభావం కలిగిన బోధన సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని , విద్యార్థులు విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరము కృషి చేస్తామని, ఎస్ఎస్సి లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు బోధన బోధనంతర సిబ్బందికి పాఠశాల తరఫున ప్రిన్సిపల్ టీ. నరేందర్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- పంట పై రసాయన మందుల వాడకం నియంత్రించాలి





సిరికొండ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 30 సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో గ్రామ పంచాయతీ కార్యాలయం, గడ్కోల్, సిరికొండ మండలం నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం గురువారం న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త, రైతులు యూరియా సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని ఎక్కువగా వేయడం వల్ల పంట రసం పీల్చే పురుగులు మరియు ఇతర వ్యాధులకు గురవుతుందని సూచించారు రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా వీలైనంతవరకు లింగాకర్షక బుట్టలను పెట్టి పురుగు యొక్క ఉధృతిని గమనించాలి అదేవిధంగా రసం పీల్చే పురుగులు అయినటువంటి తెల్ల దోమ మరియు తామర పురుగుల నివారణ కోసం పొలంలో పసుపు రంగు మరియు నీలం రంగు జిగురు అట్టలు ఎకరాకు 20 చొప్పున ఉంచుకొని పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని సూచించారు. వరి లో సింతటిక్ పైరిథ్రాయిడ్ మందుల వినియోగం నియంత్రించాలని సూచించారు. టి. నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి,రైతులు మార్కెట్ లో గిరాకి ఉన్న రకాలను సాగు చేయాలని, పంట మార్పిడి చేసి సుస్థిర ఆదాయం సంపాదించాలని, అదేవిధంగా సాగునీటిని పంట కి బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు సాగు లో ఎదుర్కొంటున్న సమస్యలు, నివారణ చర్యలు, అందుబాటులో ఉన్నటువంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించటం,పంటకి సేంద్రియ ఎరువుల వినియోగం వంటి పలు విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి లత శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారి – శ్రీమతి శివాని, ఉద్యన విస్తరణ అధికారి – విద్యా సాగర్, పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్– మామిడి రాములు వార్డు సభ్యులు కోమ్మటి గంగాధర్, తలారి హేమంత్, మరియు రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

### కిసాన్ నగర్ గ్రామంలో లంగర్ బీడీ

## కంపెనీలో 140వ మే డే వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



ప్రజా జ్యోతి,బాల్కొండ : ప్రపంచ కార్మికులార ఏకం కండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప,రద్దు చేయాలి నాలుగు లేబర్ కోడ్లను, అమెరికా ఇరాన్ పై చేస్తున్న దాడులను ఖండించాలి అనే నినాదాలతోతెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ పట్టణ కేంద్రంలోని లంగర్ బీడీ కంపెనీలో మే డే వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కావాలని ఉ ద్యమిస్తున్నటువంటి కార్మికుల పైన అక్కడి ప్రభుత్వం కాల్పులు జరిపి కార్మికులను బలి తీసుకుందని వారి రక్తం లో నుంచి పుట్టిందే ఎర్రజెండా అని వారు అన్నారు. ఈ ఎర్రజెండా ఆధ్వర్యంలో భారతదేశంలోనీ కార్మికులు 44 చట్టాలు సాధించుకున్నారని కానీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 చట్టాలను నిర్వీర్యం చేస్తూ 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి కార్మికులు అన్యాయం చేసిందని. వారు అన్నారు పెట్టుబడి దారులకు కార్పొరేట్ వ్యవస్థలకు అనుకూలంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందని వారు అన్నారు. తక్షణమే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అదేవిధంగా అమెరికా సామ్రాజ్యవాద దేశం ఈరోజు తన ఆధిపత్యం కోసం జరుగుతున్నటువంటి ఇరాన్ పై దాడిని ఆపివేయాలని ఈ యుద్ధం వల్ల అనేక చిన్న దేశాలు నష్టపోతున్నాయని వారు తెలిపారు కాబట్టి ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకొని యుద్ధాన్ని శాశ్వతంగా ఆపివేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎండి నజీర్, నిమ్మల నిఖిల్,రాజు వి. లావణ్య,అదుర్స్ గంగామణి, గంగ నర్సయ్య,పుష్ప లత తదితరులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను

## మర్యాదపూర్వకంగా కలిసిన శ్రావణి దేవేందర్ రెడ్డి



బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) మల్లు భట్టి విక్రమార్క ను బోర్లం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల దేవస్థానం దర్శనానికి వచ్చిన సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఉప ముఖ్యమంత్రిని శు భాకాంక్షలు తెలియజేసి, పలు సామాజిక మరియు ప్రాంతీయ అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, నాయకురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని ఆమె వినతి చేసినట్లు సమాచారం. ఈ సమావేశం ప్రాంతీయ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

### అత్యధిక మార్కులు

## సాధించిన విద్యార్థికి సర్పంచ్ ప్రోత్సాహం



బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి శశాంక్ ప్రతిభను గుర్తిస్తూ గ్రామ సర్పంచ్ ధర్మతేజ అభినందనలు తెలిపారు. ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాలలో శశాంక్ 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి ఉమ్మడి మండలంలోనే అత్యధిక మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ, శశాంక్‌కు సుమారు రూ.25 వేల విలువైన మొబైల్ ఫోన్‌ను బహుమతిగా అందజేశారు. విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ, మెరిట్ విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, పోటీ తత్వంతో చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని శశాంక్‌కు అభినందనలు తెలిపారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు

- గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం



బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) బీర్కూరు మండలంలోని సాంబాపూర్ గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా రూ.20 లక్షలు మంజూరు కావడంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు భవనం నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ భవనం కీలక పాత్ర పోషించనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవనం పూర్తయిన తర్వాత గ్రామపాలన మరింత సులభంగా సాగడమే కాకుండా ప్రజలకు అవసరమైన సేవలు ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఈ రాకేష్, గ్రామ సర్పంచ్ రామ్‌చందర్, సెక్రటరీ గురు, వార్డ్ మెంబర్ సత్యనారాయణ, అజ్మీరా హీరో, కురుమ హనుమాన్లు, బంగారు రవి, కురుమ శేఖర్, గైక్వాడ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే డాక్టర్


## ఆర్ భూపతిరెడ్డిని కలిసిన ఏసిపి శ్రీశైలం



నిజామాబాద్ రూలర్, సిరికొండ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 30 నిజామాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్ స్పెక్టర్ విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏసీపీగా పదోన్నతి పొందిన పుప్పల శ్రీశైలం. గురువారం నిజామాబాద్ రూలర్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రూలర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఏసీపీ శ్రీశైలం కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతిభ చాటి. ప్రజలకు మరెన్నో సేవలందించి భవిష్యత్తులో మరెన్నో ఉన్నంత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

### రుద్రూర్ -కోటగిరి

## రహదారి పై అదుపుతప్పి కారు బోల్తా





రుద్రూర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : ఓ కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన బుధవారం రాత్రి రుద్రూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిపూర్ నుండి మోస్రా వైపు వెళ్తున్న టూ 21 గా 9222 బ్రిజా కారు రుద్రూర్– కోటగిరి గ్రామానికి వెళ్లే రహదారి లో బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న పందిని ఢీ కొట్టడంతో బోల్తా పడింది. కారులో ఉన్న విట్టం పేట్ గ్రామానికి చెందిన డ్రైవర్ కారంగుల మహర్షి (30), ఏరాజ్ పల్లి గ్రామానికి చెందిన పోతురాజు చిన్న హన్మాండ్లు (38) లకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే 108 అంబులెన్సులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై సాయన్న సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతిలో కవల పిల్లల విజయం



ప్రజాజ్యోతి, బాల్కొండ నిజామాబాదు జిల్లా బాల్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పేరొందిన విద్యా సంస్థ శంబావి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో బాల్కొండ మండల కేంద్రానికి చెందిన గుట్ట పక్క రాజేందర్, జ్యోతి దంపతుల కలవ పిల్ల లైన గుట్ట పక్క శ్రీలేఖకు 519, శ్రీవిద్యకు 513 మార్కులతో సత్తా చాటడం విశేషమని శాంభవి పాఠశాలల చైర్మన్ మధుసూదన్ రాజు బొట్ల, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్ బొట్ల, ప్రిన్సిపల్ ఇంద్రాణి, వైస్ ప్రెసిడెంట్ మంజుల తదితరులు కవల పిల్లలను అభినందించడం జరిగినది.

# సంస్థాగత నిర్మాణానికి ప్రాధాన్యం

- కార్యకర్తలకు బీజేపీ దిశానిర్దేశం - పార్టీ సిద్ధాంతాల విస్తరణపై దృష్టి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:** తూప్రాన్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ పార్టీ సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బలోపేతం, కార్యకర్తల పాత్రపై సమగ్రంగా ప్రసంగించారు. పార్టీ విజయానికి పునాది బూత్ స్థాయి కార్యకర్తలేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రతి బూత్‌ను బలపరిస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొంటూ, కార్యకర్తలు క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ఇండియా, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు నేరుగా లాభాలు చేకూరుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల దాకా అభివృద్ధి ఫలాలు చేరేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పార్టీపై విశ్వాసాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ బిజెపి కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు

- మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం
- నర్సాపూర్ పరిధిలో సఖి సెంటర్ రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ
- మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్









**మెదక్ నర్సాపూర్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30 :** సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందాలని, .మెదక్ జిల్లాలో అంగన్వాడీల పనితీరు ఆదర్శంగా ఉందనీ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు. గురువారం నర్సాపూర్ పరిధిలో నిర్వహిస్తున్న సఖి - కేంద్రము. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్‌ను మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ తనిఖీ చేశారు. ముందుగా సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖీ చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకు న్నారు. అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సంబంధిత అంగన్వాడి సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సమర్థవంతంగా అమలు

- మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్








**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 30 :** బాలల సంరక్షణ పై మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా కేంద్రంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమర్థవంతంగా అమలవు తుంది కాగా గురువారం బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బాలల సంరక్షణపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను సంబంధిత సంక్షేమ అధికారి హేమ భార్గవితో కలిసి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ పై జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమవారం సమర్థవంతంగా అమలు చేయడంపై అభినందనీయం అని కొనియాడారు. బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ ను పిల్లలకు ప్రతిరోజు సందర్శించే విధంగా చూడాలని పిల్లలకు న్యాయపరమైన హక్కులు, ఆరోగ్యం, విద్య మరియు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ హేమ భార్గవి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వయంభూ శ్రీ

# కూర్మ నరసింహ స్వామివారి కళ్యాణం

- ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం - భక్తుల రద్దీతో సందడిగా మారిన దేవాలయం






**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:** తూప్రాన్ శివారులోని రామాలయం సమీపంలో ఉన్న అతి పురాతన స్వయంభూ శ్రీ కూర్మ నరసింహ స్వామి ఆలయంలో జయంతి సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం భక్తుల్ని ఆకట్టుకుంది. రెండు రోజులపాటు జరిగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగాయి. బుధవారం, గురువారం నిర్వహించిన ఉత్సవాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆంజనేయ స్వామికి చందన విలేపనం, ఆకుపూజ, ధ్వజారోహణం, సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం వైభవంగా జరిపారు. భక్తులకు బజారు రూపేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.దేవాలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలకు ఆలయ పురోహితులు అహోబిలం ప్రవీణ్, కంటాయపాలెం వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు సబిత నాగేష్ ముదిరాజ్, బొడ్డు జోత్న్న వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, జానకిరామ్ గౌడ్, నాగుల వేణుగోపాల్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. అలాగే బిజెపి నాయకులు తాటి విట్టల్ మహేష్ గౌడ్, యాదగిరి సాయి బాబా గౌడ్, శ్రీ వైష్ణవ సంగం సభ్యులు చూర్ణం విద్యాసాగర్, తిరునగరి డాక్టర్ ప్రదీప్, సింహ సుధాకర్, విష్ణు, శ్రీధర్, రాము పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు కొనుగోళ్ల ప్రారంభమెన్నడు

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి - యూరియా నుండి ధాన్యం కొనుగోళ్ల వరకు రైతులకు పడిగాపులు
- పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై తొగుటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో




**తొగుట, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** ప్రజాపాలన అంటూ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా నుండి మొదలుకొని ధాన్యం కొనుగోలు వరకు రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. తొగుట వ్యవసాయ మార్కెట్ లో గత 15 రోజులుగా పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు చేయకపోవడం, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన సాగడం పై నిరసిస్తూ తొగుట మార్కెట్ యాడ్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలు ధరించి రాస్తారోకో నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ వరంగల్ లో రైతు డిక్లరేషన్ పేరిట అలివికాని హామీలు ఇచ్చి మోసం చేశారన్నారని, యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడ్డారని, యూరియా కావాలంటే యాప్ ఇచ్చారని, మండు టెండల్లో అష్ట కష్టాలు పడి పంటలు పండిస్తే కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. ప్రభుత్వం కు రైతు సమస్యలపై ముందు చూపు కొరవడిందని, నాడు కెసిఆర్ హయాంలో పంట కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక ఉ ఒడేదన్నారు. తొగుట మార్కెట్ లో 4900క్వింటళ్ల పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు చేసినా ఒక్క పైసా కూడా రైతులకు రాలేదన్నారు. మార్కెట్ లో గత 15రోజులుగా 50టన్నుల వరకు పొద్దు తిరుగుడు ధాన్యం పేరుకు పోయిందని, కేంద్ర ప్రభుత్వ టార్గెట్ అయిపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యంను రాష్ట్రం మొత్తంలో బి గ్రేడ్ లో కొనుగోలు చేయడం అంటే రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు. మార్కెట్ కు ధాన్యం తీసుకువస్తే గేట్ కు తాళం వేయడమే ప్రజా పాలననా అని మాజీ సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు గోస, యూరియా గోస, కొనుగోలు గోస లతో రైతులు విసిగి పోయారని వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాధాలు చేశారు. రాస్తారోకో తో వాహనాలు నిలిచిపోవడంతో ఎస్ఐ రవికాంత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళనను విరామింప జేశారు. అనంతరం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగసాని రాజిరెడ్డి, బక్క కనకయ్య, నాయకులు సిలివేరి మల్లారెడ్డి, వేల్పుల స్వామి, దోమల కొమురయ్య, సుతారి రమేష్, కుర్మ యాదగిరి, నరేందర్ గౌడ్, మాదాసు అరుణ్ కుమార్, రదం భాస్కర్ గౌడ్, ఎల్లం, మంగ నరసింహులు, అంజయ్య, భిక్కనూరు శ్రీశైలం, మంగ యాదగిరి, అనిల్ కుమార్, మాదారం ప్రశాంత్, బోయిని శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, సుతారి రాంబాబు, బిక్కనూరి సంతోష్, జహంగీర్, పర్శరాములు, నాగయ్య, మల్లేశం తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పసికందుల ప్రాణాలు కాపాడడం మన బాధ్యత

- మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్



**అల్లాదుర్గం ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మనుషులు ఎవరు అనాధలుగ మారకూడదని పసికందుల ప్రాణాలు కాపాడం మనందరి బాధ్యతని మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో( డోలారన )అనే విన్నుత కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న చిన్నారులను ఆదుకోవడానికి ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిశు సంక్షేమ ఉయ్యాలను వినియోగించుకోవాలని కోరారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రులు, చిన్నారులను సాకలేని పరిస్థితిలో ఉన్నవారు పసిబిడ్డలను రోడ్ల పైన, చెత్తకుప్పల్లో వదిలేసి వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయకుండా ఉండడమే ఈ డోలారణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తొట్టిలోంచిన పిల్లల్ని ఆసుపత్రి అధికారులు, వెంటనే స్వాధీన పరుచుకొని వైద్య పరీక్షలు నిర్వహించి సంరక్షణ చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, మూఢనమ్మకాలతో లేదా ఆర్థిక ఇబ్బందులతో పసిపిల్లలను పడేయరాదని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, ఎస్సై శంకర్, డాక్టర్ సారిక, కాంగ్రెస్ నాయకులు బాల కిషన్ తదితరులున్నారు.

## మెల్లూరు గ్రామంలో

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


- తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ రంగారెడ్డి




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:** వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు తమ పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం రైతులకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని స్పష్టం చేశారు. సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ, గ్రామ రైతుల కోసం ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని, పంట అమ్మకాలలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ దిగుబడులను నేరుగా విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన

# గురవన్నపేట సర్పంచ్ జహంగీర్ గౌడ్



**కొమురవెల్లి, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):-** మండలంలోని గురవన్నపేట గ్రామ సర్పంచ్ బుడిగె జహంగీర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేయడానికి కృషి చేస్తోందన్నారు. పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం జహంగీర్ గౌడ్ పార్టీలో చేరడం శుభపరిణామమని, ఆయన సహకారంతో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సర్పంచ్ జహంగీర్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు తనను ఆకర్షించాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలో చేరానని, అధికార పార్టీ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని చెప్పారు. అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, గ్రాుజూ మాజీ ఛైర్మన్ మెరుగు కృష్ణ, గురవన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి చంద్రం, మాజీ ఎంపీటీసీ బుడిగే ఐలేని గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, సేవాదళ్ అధ్యక్షులు బుడిగే అశోక్, మండల పార్టీ సెక్రటరీ బుడిగే బిక్షపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, గొదల నవీన్, బుడిగే హరీష్, సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు--చిన్నారుల రక్షణ మనందరి బాధ్యత

### షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు

### మహిళలు, బాలల భద్రతపై షీ టీమ్స్ అవగాహన సదస్సు

పరిగి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్నారుల రక్షణ కేవలం కుటుంబానిదే కాదు సమాజం మొత్తానికి బాధ్యత అని పరిగి షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు అన్నారు. ప్రజా పాలన--ప్రగతీ ప్రణాళికలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డియస్పి శ్రీనివాస్ ఆదేశాల







మేరకు గురువారం పరిగి పట్టణము లోని లేబర్ అడ్డ దగ్గర బాలల రక్షణ, భద్రతా అలాగే మాదకద్రవ్యాల వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు మాట్లాడుతూ సామాజిక సంక్షేమం, బాలల హక్కులు, బాలల రక్షణ, లింగ వివక్షత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే షీ టీమ్స్ సేవలు, మహిళలు-చిన్నారుల భద్రతపై ప్రత్యేకంగా వివరించారు. మహిళలు, చిన్నారుల పట్ల ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్ 100, షీ టీమ్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదనంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలు (1930), గుడ్ టచ్-బ్యాడ్ టచ్ వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లేబర్లు, షీ టీమ్ సభ్యులు బి.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

### జడ్.పి.హెచ్.ఎస్ బాలిక పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

బషీరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్




First:- Peddagolla Deepika 536 Mark's E/M
Second:- Sulegam Amulya 531 Marks E
Third:- Vanarashi Bhavani 528 Mark's E/M
First:- Mala Swarnalatha 541 Mark's T/M
Second:- Dorepally Madhusri -530 Marks T/M
Third:- Rathod Anitha Bai 508 Mark's T/

ఉన్నత (బాలికల) పాఠశాల లో పది పరీక్షలు ఉత్తీర్ణతలో బాలికలు సత్తా చాటారు.ఈ సందర్భంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హిర్యా నాయక్ మాట్లాడుతూ పాఠశాల ఉత్తీర్ణత 92 శాతం రావడం గణనీయమని, ప్రభుత్వ పాఠశాలలో అనుభవంతులైన ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు పాఠాలు బోధించడం విద్యార్థులు శ్రద్ధతో చదవడంతో, పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం చాలా సంతోషమని అన్నారు.పాఠశాల ఇంగ్లీష్ మీడియం మొదటి స్థానంలో పెద్ద గొల్ల దీపిక 536,రెండోవ స్థానం సులేగం అమూల్య 531,మూడవ స్థానం లో వనరాశి భవాని 528, అదేవిధంగా తెలుగు మీడియంలో మొదటి స్థానంలో మాల స్వర్ణలత 541,రెండోవ స్థానం దోరే పల్లి మధు శ్రీ 530,మూడవ స్థానం లో రాథోడ్ అనిత భాయి 508 మార్కులు సాధించిన వారికి పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు హిర్యా నాయక్,పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిలను అభినందించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ పేర్కొన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని లిమ్స్ న్యూరో మరియు కార్డియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఓపి సేవలు చేస్తున్నట్లు లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత ఓపి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న లిమ్స్ హాస్పిటల్ అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉచితంగా ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తూ గుండె టెస్టు, ఎక్రేస్, సిటీ స్కాన్ ఇలాంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ లిమ్స్ హాస్పిటల్ కు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకుని వారి ఆరోగ్యం పై శ్రద్ధ చూసుకోవాలన్నారు.



# పెట్రోల్, డీజిల్ కొరతను నివారించాలి

### కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం కృత్రిమ కొరత సృష్టించిన మోడీ సర్కార్‌ను ఖండిస్తున్నాం- సిపిఎం

పరిగి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతతో అనేక ప్రాంతాల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయని, దీంతో రైతులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా నేడు పరిగి పట్టణంలో భారత పెట్రోల్ బంక్ ముందు సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ, కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే ఆయిల్ కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తోపాటు చమురు సంస్థలు కలిసి సామాన్య ప్రజలను దోచుకునే కుట్రలో భాగంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చెబుతూనే, మరోవైపు కృత్రిమ కొరతను సృష్టించడం కేంద్ర బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యకు నిదర్శనమని తెలిపారు. యుద్ధ పరిస్థితుల్లో ఆయిల్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో



కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ధరలను నిలిపివేసి, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరల భారం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోందని పేర్కొన్నారు. రష్యా నుంచి తక్కువ ధరకు ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, ఆ లాభాన్ని ప్రజలకు అందించకుండా కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్ బంక్ డీలర్లు ముందస్తుగా భారీ మొత్తంలో డిపాజిట్లు చెల్లించినప్పటికీ, చమురు సంస్థలు టాంకర్ల ద్వారా సరఫరా చేయడంలో విఫలమవుతున్నాయని తెలిపారు. డీజిల్ కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాహనాలు నిలిచి పోవడంతో రవాణా వ్యవస్థ దెబ్బతింటోందని పేర్కొన్నారు. దీనివల్ల నిత్యావసరాల ధరలు పెరిగి పేద మరియు మధ్యతరగతి ప్రజలపై భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చమురు నిల్వలను తక్షణమే విడుదల చేసి, అన్ని పెట్రోల్ బంకులకు పూర్తి స్థాయిలో ఇంధన సరఫరా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.డి. హబీబ్, శేఖర్, వెంకటయ్య, పెంటయ్య, నర్సింహా, మహబూబ్, జంగయ్య, రవి, రాములు, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ అసిస్టెంట్ పదవీ విరమణ వేడుకలు

### మెమొంటోను అందజేసిన పంచాయతీ కార్యదర్శులు

### విధి నిర్వహణలో ఆదర్శవంతం

### తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్

### కోడంగల్ కడా పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు



నిర్వహిస్తున్న ప్రమీల గురువారం రోజు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పదవి విరమణ వేడుకల సమావేశంలో ఆమెను శాలువతో ఘనంగా సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ కడా కార్యాలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది ఆమెను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఇన్నాళ్లపాటు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ఆదర్శవంతమైన ఉద్యోగిగా నిలిచారని గుర్తు చేశారు. గత నాలుగేళ్లుగా ఈ



కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ ప్రమీల కిందిస్థాయి ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సోదర భావంతో తన ఉద్యోగానికి వన్నెతెచ్చేలా విధులు నిర్వహించారని గుర్తు చేశారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరు కూడా ఎప్పుడో ఒకసారి పదవి విరమణ పొందవలసి వస్తుందని చెప్పారు. ఉన్నన్నాళ్ళు ఓ కుటుంబంలా ఉంటూ ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించేలా ముందుకు వెళ్లడం ఉద్యోగానికే వన్నె తెచ్చేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎంపీ ఓ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు వీరన్న, ఇస్మాయిల్, లాలప్ప,పక్రోజీ, అశోక్, అంబికా, అమరేశ్వరి, సంధ్యారాణి,రికార్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మే 4 నుంచి రైతు వారోత్సవాలు

### తాండూర్ కు రానున్న మంత్రి శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్

తాండూరు ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4 నుండి 9 వరకు వ్యవసాయ వారంగా ప్రభుత్వం నిర్ణయించడంతోపాటు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయం అధికారి రాజారత్నం,తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ



నర్సింలు వెల్లడించారు. ఈ నెల 4న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రానున్నట్లు చెప్పారు. ఈనెల 4న ప్రారంభం కానున్న జిల్లా రైతు వారోత్సవాల సభ కొడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉంటుందని చెప్పారు. ఈ సమావేశానికి సుమారు 1500 మంది రైతులు పాల్గొనేలా ఏర్పాట్లు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ,కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మంబాపూర్ నారాయణరెడ్డి, తాండూర్ వ్యవసాయ అధికారి కొమురయ్య, వివిధ మండలాకు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు తదితరులు ఉన్నారు.

## రవీంద్రభారత వేదికగా దళిత గౌరవానికి నిలువెత్తు నిదర్శనం

### ఎన్కేపల్లి యువకుడు పడాల బాబుకు "దళిత రత్న" అవార్డు

మోమిన్ పేట్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని రవీంద్రభారతి లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన యువకుడు పడాల బాబుకు ప్రతిష్టాత్మక



"దళిత రత్న" అవార్డు ప్రదానం చేయడం జరిగింది. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, సేవా భావంతో ముందుకు సాగుతున్న పడాల బాబు చేసిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందజేయడం విశేషం. గ్రామ స్థాయి నుంచి సామాజిక చైతన్యం పెంపొందించడంలో, పేదలకు అండగా నిలవడంలో, యువతను సన్మార్గంలో నడిపించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, పడాల బాబు లాంటి యువకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. దళిత సమాజానికి గౌరవాన్ని తీసుకువచ్చే విధంగా ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అవార్డు స్వీకరించిన అనంతరం పడాల బాబు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవాన్ని అందించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్కేపల్లి గ్రామ ప్రజలు, మోమిన్‌పేట్ మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ గ్రామానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయి గౌరవం పొందడం గర్వకారణమని పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ కోసం ఎయిర్‌టెల్ వారి నెక్స్‌ట్రా అదానీకనెక్స్

### - సహకారంతో గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు శంకుస్థాపన

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): వ్యూహాత్మక భాగస్వామ్యంలో,ఎయిర్‌టెల్ వారి నెక్స్‌ట్రా గిగావాట్-స్థాయి డేటా సెంటర్ నిర్మాణానికి నాయకత్వం వహిస్తూ,జాతీయ డిజిటల్ మౌలిక సదుపాయాల మైలురాయిని నడిపిస్తోంది.విశాఖపట్నం, భారతదేశం- గూగుల్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తన ప్రతిష్టాత్మకమైన ఏఐ హబ్‌కు శంకుస్థాపన లేటెన్సీ ఫైబర్ మరియు నెక్స్ట్-జెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ వంటివి వైజాగ్‌లో భారీ స్థాయిలో,ప్రపంచ స్థాయి ఏఐ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తాయి అని అన్నారు.భారత ప్రభుత్వ ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విశాఖపట్నంలో ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమం, భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలపాలన్న



చేసింది. భారతదేశంలో ఇప్పటివరకు కంపెనీ చేసిన అతిపెద్ద పెట్టుబడి ఇదే.భారతదేశ ఆర్థిక మరియు పర్యావరణ స్థితిస్థాపకత పట్ల గూగుల్ యొక్క నిబద్ధతను బలోపేతం చేయడానికి, నెక్స్ట్రా యొక్క అత్యుత్తమ డేటా సెంటర్లు, పాన్-ఇండియా అల్ట్రా-లో-లేటెన్సీ ఫైబర్, గ్రీన్ పవర్ మరియు నెక్స్ట్-జెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌ను వినియోగించుకుంటూ,అదానీకనెక్స్‌తో కలిసి ఎయిర్‌టెల్ యొక్క నెక్స్ట్రా ఈ గిగావాట్-స్థాయి ఎకోసిస్టమ్ నిర్మాణానికి నాయకత్వం వహిస్తుంది. తార్లువడ వేడుకలో ప్రముఖులు పాల్గొన్నారు.అశ్విని వైష్ణవ్ (కేంద్ర రైల్వే, సమాచార ప్రసార,ఎలక్ట్రానిక్స్ & ఐటీ శాఖల మంత్రి),నారా చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి) నారా లోకేష్ (ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి) బికాష్ కోలే (గూగుల్ క్లౌడ్ ఉపాధ్యక్షులు) కరణ్ జీత్ అదాని (అదానీ గ్రూప్ డైరెక్టర్లు) రాకేష్ మిట్టల్ (భారతి ఎంటర్‌ప్రైజెస్ ఉపాధ్యక్షులు).ఈ కార్యక్రమం గురించి భారతీ ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గోపాల్ విట్టల్,గూగుల్,అదానీలతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఈ చారిత్రాత్మక ఏఐ హబ్‌ను నిర్మించడం ద్వారా,భారతదేశ డిజిటల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో మేము సహాయపడతాము.ప్రపంచ ఏఐ పటంలో విశాఖపట్నం ఒక కొత్త కేంద్రంగా ఆవిర్భవిస్తున్నందున, కేవలం మన ప్రజలకే కాకుండా యావత్ ప్రపంచానికి ఆవిష్కరణలు మరియు సుస్థిర వృద్ధిలో భారతదేశం ముందంజలో ఉండేలా మేము చూస్తాము.మా పూర్తి స్థాయి అత్యుత్తమ డేటా సెంటర్లు, గ్రీన్ పవర్ వినియోగం,పాన్-ఇండియా అల్ట్రా-లో- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను ప్రతిబింబిస్తుంది.

ఈ దార్శనికతను,సాకారం చేయడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు మద్దతు, నిబద్ధతకు ధన్యవాదాలు.ఇండియా ఏఐ హబ్,విశాఖపట్నంలో తీరానికి చేరే మూడు సముద్రగర్భ కేబుళ్లు దేశ భవిష్యత్ ప్రయాణానికి అత్యంత ముఖ్యమైన మౌలిక సదుపాయాలుగా మారతాయి.భారతదేశంపై మీరు నిరంతరం ఉంచుతున్న నమ్మకానికి గూగుల్‌కు ధన్యవాదాలు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు వేగం, విశ్వాసం,వ్యాపార సౌలభ్యంతో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే ఒక ప్రధాన పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవిస్తోంది. విశాఖపట్నంలోని గూగుల్ ఏఐ హబ్,మన అభివృద్ధి చెందుతున్న టెక్ కారిడార్‌కు ఒక మూలస్తంభంగా నిలుస్తుంది. ఇది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ,మన యువతకు విలువైన అవకాశాలను కల్పిస్తూ,ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. మా దృష్టి కేవలం పెట్టుబడులను ఆకర్షించడం వరకే పరిమితం కాదు ఈ సాంకేతికత ఆధారిత వృద్ధి ప్రస్థానంలో స్థానిక ప్రతిభ, స్టార్టప్‌లు,సంస్థలు చురుకైన భాగస్వాములు కావాలని మేము కోరుకుంటున్నాము.కేంద్ర ప్రభుత్వ బలమైన మద్దతుతో,అభివృద్ధి చెందిన భారతదేశమనే దార్శనికతకు అనుగుణంగా,గూగుల్‌తో కుదిరిన ఈ భాగస్వామ్యం, అత్యాధునిక ఆవిష్కరణలను సమ్మిళిత వృద్ధితో మేళవించి,ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి వర్గానికి అవకాశాలు అందేలా చూడాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## ఉన్నత విద్యా శాఖ రాష్ట్ర కమిటీలో రెడ్డంగారి నవీన్ రెడ్డికి చోటు

మేడ్చల్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖలో అడ్మిషన్ అలాగే ఫీజు రెగ్యులేటరీ కమిటీ (ప్రవేశ అలగే ఫీజు నియంత్రణ కమిటీ) సభ్యులుగా కిష్టాపూర్ - పూడూరు డివిజన్ పరిధి కిష్టాపూర్ గ్రామానికి చెందిన చార్టర్ అకౌంటెంట్ రెడ్డంగారి నవీన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ధరల నియంత్రణ కమిటీలో నవీన్ రెడ్డి సేవలు అందించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ రాష్ట్ర కమిటీలో సభ్యులుగా నియమించిందని, వారి నమ్మకాన్ని వొమ్ము చేయకుండా సేవలు అందిస్తానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఫీజుల నియంత్రణకు పాటు పడతానని స్పష్టంచేశారు.

## విద్యాశాఖ వారోత్సవాలను ఉత్సవంలా నిర్వహించాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి 18 వరకు నిర్వహించనున్న విద్యాశాఖ వారోత్సవాలను గ్రామ గ్రామానా పెద్ద ఎత్తున ఉత్సవాల్లా నిర్వహించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా అధికారులను ఆదేశించారు.గురువారం





హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, డీఈవోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ నుంచి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, విద్యాశాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగితా రానా మాట్లాడుతూ, మే 11 నుంచి 18 వరకు డే వారీగా నిర్వహించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో వారోత్సవాలను విజయవంతం చేసేలా పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యాశాఖ వారోత్సవాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని యోగితా రానా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ జయంతి.


వేములవాడ,ఏప్రిల్, 30 :ప్రజా జ్యోతి. హిరణ్య కాశ్యపుడు మూడులో కలనుముప్పుతిప్పులుపెట్టుచు బుషులును శ్రీహరి భక్తులును ఎన్నో వేధింపులుకు గురిచేయగా శ్రీమహావిష్ణువు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిగా (వైశాఖ శుక్ల చతుర్దశి) రోజున అవతరణ దినమే మన ము నరసింహజయంతిగా జరు పుకుంటున్నాము హిరణ్యకశిపుడు తన కుమారుడై నటువంటి భక్త ప్రహ్లాదుని నానా రకాల హింసలకు గురిచేసి నారా యణ యొక్క భజనను సంకీర్తన ను ఆపవలెనని ఎన్నో రకాల క ష్టాల గురి చేసిన భక్త ప్రహ్లాదుడు నారాయణ



జపంతోని జీవితాన్ని సార్థకం చేసుకున్నాడు హిరణ్యకశిపుడు ఎక్కడున్నాడు రానీహరి చూపించమనగా ఇందుగలడు అందులేడని సందేహము వలదు చక్రీసర్వోపగతుండు ఎందెందు వెతికినా అందదే గలడు అని చెప్పగా నీ హరి ఈ స్తంభము నందుగలడా అని అడగగా అవును అందుగలడు ప్రహ్లాదుడు అని చెప్పగా తన వద్దనున్న గదతోని స్తంభమును కొట్టగా స్తంభం నుండి మానవసింహా కలిసిన ఆకారంతో దిక్కులు పెక్కటిల్ల సింహగర్జనలతో నర్సింహాస్వామి వైశాఖ శుక్ల చతుర్దశి రోజున పగ లు కాకుండా రాత్రి కాకుండా సాయంత్రం సంధ్యా సమయంలో బయటకు వచ్చి హిరణ్యకాశ్యపు ని చేతులతో ఎత్తుకొని దార్వజ గడప మీద కూర్చుండి చీల్చి సం హారం చేసిన రోజునే నృసింమ జయంతి పండుగ జరుపుకుంటు న్నాం ఈరోజు స్వామివారిభక్తులు ఉపవాసం ఉండి సాయంత్రం నర సింహ కవచం పటిస్తూపూజచేసి స్వా మివారికి పానకం వడపప్పు సమర్పిస్తారుపవిత్రమైనరోజుస్వామిని దర్శించుకుని ఎల్లవేళలా కా పాడమని వేడుకుంటారు.

## గురుకుల విద్యార్థులకు మంత్రి అడ్లూరి సన్మానం

ఇల్లంతకుంటఏప్రిల్30(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న మందాడి హని అనే విద్యార్థిని నిన్న వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచి సోసైటీ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించగా ఈ విశిష్ట విజయాన్ని గుర్తిస్తూ గురువారం రోజు సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్




ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, గురుకుల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మందాడి హని సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లితండ్రులు పాల్గొన్నారు

## కొలిమికుంటలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి, ఏప్రిల్ 30 ( ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం కొలిమికుంట లో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. కులమతాలకు అతీతంగా



అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఎక్కడా కూడా అంటరానితనం, అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. కార్యక్రమం లో ఎంపీడీవో వేణుగోపాలరావు, కార్యదర్శి రాజశేఖర్, గ్రామ పాలన అధికారి వనిత, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘ నాయకులు, అంగన్వాడి టీచర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### పెండింగ్‌లో ఉన్న పోల్స్ షిఫ్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి ) నగరంలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎన్‌పీడీసీఎల్, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న పోల్స్ షిఫ్టింగ్ పనులు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, అధిక పవర్ లోడ్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై భారం తగ్గించే చర్యలు, నగరపాలక సంస్థ విద్యుత్ వినియోగంలో తలెత్తుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, విద్యుత్ శాఖ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి విద్యుత్ వినియోగ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక పవర్ లోడ్‌ను నియంత్రించి విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న లైబ్రరీ భవనం, ఐసీసీసీ భవనం, కాశ్మీర్ గడ్డ రైతు బజార్ తదితర ప్రాంతాలకు త్వరితగతిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించాలని, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పోల్స్ షిఫ్టింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. చెట్ల కొమ్మలు నరికే సమయంలో నగరపాలక సంస్థకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. చెట్ల కొమ్మలను రోడ్లపై వదిలేయడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. “నగర అభివృద్ధి పనుల్లో విద్యుత్ శాఖ పాత్ర కీలకం. పెండింగ్‌లో ఉన్న పనుల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలి. నిర్దేశించిన గడువులోగా అన్ని పనులు పూర్తి చేసి నివేదిక సమర్పించాలి” అని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ అరుణ్, ఏఈ గఫూర్, విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్, ఈఈ రాజం, ఏఈ లావణ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూల సంకేతాలు...

### తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యం డాక్టర్ లక్ష్మణ్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి ) ఐదు రాష్ట్రాల ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బీజేపీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందని, అంచనాలకు మించిన ఫలితాలు సాధిస్తామని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.గురువారం కరీంనగర్‌లోని గణేష్ నగర్ బైపాస్ రోడ్డులో ఉన్న అదితి హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులకు నాంది పలికేలా ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం మోదీ తొలి తెలంగాణ పర్యటన ఇదేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే సభగా నిలుస్తుందని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు వివరించేలా “జనాగ్రహ సభ”ను బీజేపీ తెలంగాణ శాఖ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ హాజరయ్యే ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివస్తా




రని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్రాన్ని ఎలా నడపాలో తెలియని పరిస్థితిలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఇప్పటికే “వీఆర్ఎస్” ఇచ్చారని, ఆ పార్టీ పూర్తిగా అవుట్ డేటెడ్ పార్టీగా మారిపోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కరీంనగర్‌లో బీజేపీ మేయర్ గెలవడం ప్రజల్లో వస్తున్న రాజకీయ మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని డాక్టర్ లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా రైతులలో అవగాహన

ఇల్లంతకుంట ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు సంయుక్తంగా గురువారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో వానాకాలంలో చేసే సాగు పంటల




పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ టి అరుణ్ బాబు మాట్లాడుతూ వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటలలో యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. యూరియా వాడకాన్ని తగ్గించుకోవడానికి రైతులు తమ పొలంలో జనుము మరియు జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులను, జీవన ఎరువులను, సేంద్రీయ ఎరువులు వాడటం ద్వారా అవి పంట దిగుబడిని పెంచడమే కాకుండా భూమిని కూడా సారవంతం చేస్తాయని చెప్పారు. సాధారణంగా తెలంగాణలో వరి పంట 50 శాతానికి పైగా ఉండటం వలన ఇది భూమి సారవంతంని దెబ్బతీస్తుంది కాబట్టి రైతులు వరి పంటలకు బదులుగా పప్పు ధాన్యాలు వంటి పెసర, మినుమ, బొబ్బర్లు మరియు నూనె గింజలు వంటి కుసుమ, ప్రొద్దుతిరుగుడు, ఆముదము, ఆవాలు సోయాబీన్ వంటి పంటల వైపు



రసాయనాలను అధిక మొత్తంలో కాకుండ అవసరమైన మేరకే వినియోగించాలని, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు నీటి వినియోగం ఆరుతాడి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల ద్వారా తగ్గించుకోవాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి జి. ప్రవీణ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు చెప్పిన పద్ధతులను రైతులు వానకాలంలో అవలంబించి సాగు ఖర్చులని తగ్గించుకుంటూ లాభాలను వెళ్లాలని సూచించారు, ఇది రైతులకు లాభాన్ని ఇవ్వడమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన సన్న రకం వరి రకాలు కూనారం వరి 2, తెలంగాణ సోనా, సిద్ధి మరియు సాంబ మసూరి పంట రకాలను సాగు చేయాలని సూచించారు. పొందాలని కోరారు వ్యవసాయ శాఖ వారు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అందిస్తున్నారని తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారిని అర్చన మాట్లాడుతూ రైతులు వచ్చే వాన కాలంలో రాష్ట్ర ప్రభుత్వము సిఫార్సు చేసిన సన్నరకం వడ్లను పండించి లాభాలు పొందవచ్చును అని చెప్పారు అదేవిధంగా ఎటువంటి సన్న రకాలను వాడుకోవాలో రైతులకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినందుకుగాను రైతులు వ్యవసాయ శాఖ వారికి అదేవిధంగా శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు జగజీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి అరుణ్ బాబు, మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్ వ్యవసాయ విస్తరణ అధికారిని అర్చన గ్రామ సర్పంచ్ జుట్టు శేకర్ , ఉప సర్పంచ్ సింగిరెడ్డి మనోహర్ , కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాకేష్, ధనుంజయ నాయక్ గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఆర్ టి సి ని ప్రభుత్వంలో విలీనం చేయడం చరిత్రత్మక నిర్ణయం న్యాత నవీన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వేములవా డ నియోజకవర్గం.

వేములవాడ,ఏప్రిల్,30:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో గురు వారం రోజున వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అలాగే వేములవాడ అభివృద్ధి ప్రాధాత, ప్రజల ఆశీర్వాదం పొందిన మన అందరి ప్రియతమ నాయకుడు ఆది సీనన్న కు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఇది ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిందని తెలిపారు. అంతేకాకుండా పిఆర్సీని 11 శాతానికి పెంచడం ద్వారా ప్రభుత్వం కార్మికుల పట్ల తన నిబద్ధతను చాటిందని అన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం సాధించి చూపిందని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు మూడు రోజుల సమ్మె చేపట్టగానే, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్చలకు పిలిచి, కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత



అని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను గౌరవిస్తూ, వారి సంక్షేమాన్ని కాపాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. ఆర్టీసీ కార్మికులను అండగా నిలబెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర విప్ ఆది శీనన్న యూత్ కాంగ్రెస్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నాగం మురళి, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, వేములవాడ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, రూలర్ మండల అధ్యక్షుడు రోమల ప్రవీణ్, అర్బన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, మైనార్టీ సెక్రటరీ సాహెద్ పాషా, సోషల్ మీడియా వినయ్ గౌడ్, సందేల శశి కుమార్, వంగ సాయి,ఇర్ఫాన్, మల్లారం రాజేందర్, నవీన్, సోహెల్ ఖాన్, మ్యాధారి సన్నీ , గష్కంటి అశోక్, సమర్పన్, ఆర్టీసీ కార్మికులు, వేములవాడ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలిపెల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎం ఎల్ ఏ రసమయి

ఇల్లంతకుంట ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గలిపెల్లి గ్రామంలో గురువారం రోజు పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది ఈ జాతరకు మానకొండూర్ మాజీ ఎం ఎల్ ఏ రసమయి





బాలకిషన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బద్దం శేకర్ రెడ్డి ఆలయకమిటీ సభ్యులు రసమయి బాలకిషన్ ను సన్మానించారు తదుపరి ఇల్లంతకుంట మండలం కేంద్రంలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి ఒల్లలా ప్రభాకర్ గొడుగు తిరుపతి గోడిషేలా జితేందర్ గౌడ్ దేవేందర్ రెడ్డి రవీంద్ర శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ కిషన్ నరేష్ వేణు ముత్యం తదితరులు పాల్గొన్నారు

## ఎక్స్పోర్ట్, వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన

చొప్పదండి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): వ్యవసాయ శాఖ చొప్పదండి డివిజన్ ఆధ్వర్యంలో గురువారం రామడుగు, చొప్పదండి ,గంగాధర మండల రైతులకు హైదరాబాద్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ అండ్ ఎక్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు అగ్రికల్చర్ వ్యవసాయ ఉత్పత్తిలో ఎక్స్పోర్ట్, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల



గురించి అవగాహన కల్పించారు. ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వాటి అభివృద్ధి ఎలా ఉండాలి అనేదాని గురించి వివరించారు. డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శని ఆత్మ బ్లాక్ ఫార్మర్ అడ్వైజర్ కమిటీ మెంబర్ లకు ఆత్మ ముఖ్య ఉద్దేశం, ఆత్మ తరుపున ఏలాంటి ప్రోగ్రామ్ లు చేయాలో తెలియజేశారు. రైతులు వరి పంటనే కాకుండా పంట మార్పిడి చేసి వివిధ రకాల పంటలు అయిన పప్పు దినుసులు, నూనె గింజ పంటల సాగు చేసుకోవాలని పేర్కొన్నారు. ఉద్యాన అధికారి రోహిత్ ఆయిల్ పాము సాగు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో చొప్పదండి మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఆత్మ బి.ఎఫ్.ఎస్.సి చైర్మన్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ సర్పంచ్ కనుకయ్య

గంగాధర ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి) మండలంలోని చెర్లపల్లి (ఆర్) గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య గురువారం మజ్జిగ, మరియు ఓఆర్ఎస్



ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఉండటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు కనుకయ్య తెలిపారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కూలీలకు సూచించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులను శాలువతో సన్మానించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సామాగ్రి పంపిణీ




**నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని పైనంపల్లి గ్రామంలో ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి వరకు గల విద్యార్థినీ, విద్యార్థులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కి చెందిన మచ్చ నాగరాజు, గాయత్రి ల ఐదవ వివాహ వార్షికోత్సవ సందర్బంగా విద్యార్థులకు సమ్మర్ వేకెషన్ క్లాసులకు ఉపయోగపడే విదంగా వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, షార్నార్స్, ఏరైసర్ లు పంపిణీ చేసారు. నాగరాజు హైదరాబాద్ లోని డీపెన్ ఏఐ సాఫ్ట్వేర్ కంపెనీ లో సాఫ్ట్వేర్ ఉద్యోగి గా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే "ఉజ్వల భవిష్యత్" ఉంటుందని చదువుతో విద్యార్థులు ఎల్లలు దాటవచ్చని చిన్నవయసు నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తెలియజేసారు. ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్, బీజేపీ మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, ది రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్, ఉత్తమ విద్యాసేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, బొడ్డు ఉషా, తదితరులు పాల్గొన్నారు.

### సత్తుపల్లి విజయవాడ
# ఎక్స్ ప్రెస్ 15% బస్సు చార్జీల తగ్గింపు

**సత్తుపల్లి ఏప్రిల్30(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నుండి విజయవాడ ఎక్స్ప్రెస్ బస్సు చార్జీల ను తగ్గించినట్లు, డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రాలో తిరిగే ఎక్స్ప్రెస్ బస్సులకు ఆంధ్ర సెక్టార్ వినన్నపేట నుండి విజయవాడ 15 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నుండి విజయవాడ వెళ్లే ఎక్స్ప్రెస్ బస్సులలో విస్సన్నపేట నుండి విజయవాడ కేవలం 80 రూపాయలతో ప్రయాణించవచ్చునని ఆయన అన్నారు. 15% రాయితీ ప్రకటించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. గతంలో వినన్నపేట నుండి విజయవాడ 90 రూపాయలు చార్జీ ఉండేది అని ఇప్పుడు 80 రూపాయలుగా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.కావున సత్తుపల్లి డిపో పరిధిలోని విజయవాడ వెళ్లే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ కోరారు.



### అంగన్వాడీ టీచర్‌గా
# ప్రేమా భాయ్ సేవలు ప్రశంసనీయం

– ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి



**కల్లూరు ఏప్రిల్30(ప్రజా జ్యోతి )** అంగన్వాడీ టీచర్ గా ప్రేమా భాయ్ గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులకు అందించిన సేవలు అందరి మనసులలో శాశ్వతంగా ఉంటాయని, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు సెక్టార్ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్ ప్రేమా భాయ్ రిటైర్మెంట్ కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ, స్త్రీ శిశు సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఐసిడిఎస్ సేవలను ప్రజలకు అవగాహన లేని సమయంలో,ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో సమాజంలోకి తీసుకువెళ్లారన్నారు. గర్భిణీ , బాలింతలు, చిన్నారులకు అంగన్వాడి టీచర్ గా లబ్ధిదారులకు సేవలు అందించి ప్రజల అభిమానాన్ని గెలుచుకున్నారని అన్నారు. ఉద్యోగంలో జాయిన్ అయిన తరువాత ఐసిడిఎస్ వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, వివరాలు రికార్డు పుస్తకాల్లో నమోదు చేసి ఉన్నతాధికారులకు రిపోర్టులు అందిస్తూ అధికారుల మన్ననలు పొందారని అన్నారు. యూనియన్ లీడర్ గా టీచర్లు, ఆయాల సమస్యలను ఉన్నతాధికారులు ,ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సంక్షేమంతో పాటు సమాజ సేవ చేయడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన ప్రేమాభిని ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు వాణి శ్రీ, పద్మావతి, రతమ్మ ,శ్రీ లక్ష్మీ, పద్మజ, జయమ్మ ,లక్ష్మి, పద్మ,రుక్మిణి, జమున, సావిత్రి, విజయలక్ష్మి, జహేద బేగం రాజకుమారి, హేమలత, కృప, సరస్వతి , సఫియా బేగం, అచ్చమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకుంటున్న పెండేల బ్రదర్స్

– ఎన్నికల సమయంలో మేనిఫెస్టోను అమలు చేస్తున్న వైనం
– నేడు మరొక పేదింటి ఆడబిడ్డ పెల్లి ఖర్చులకు రూ. 5వేలు అందజేత



**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** గత మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెండేల రాజు పోటీ చేసిన క్రమంలో శ్రీహరివాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండేల హరికృష్ణ మేనిఫెస్టోను విడుదల చేశారు. 17వ వార్డులో ఏంటి ఆడబిడ్డ పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు, పేదింటి గర్భిణీ స్త్రీల డెలివరీ ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు, పేదలు ఎవరైనా చనిపోతే వారి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఇస్తామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట మేరకు గురువారం 17వ వార్డుకు చెందిన పేదింటి కుటుంబానికి చెందిన కేసరి రాములు (లేటు) -ఎల్లమ్మ దంపతులు కుమార్తె వివాహం జరిగి సుమారుగా నెల రోజులు కావస్తున్నందున అప్పుడు అందుబాటులో లేకపోవడంతో కేసరి శైలజ నూతన దంపతులను వైస్ చైర్మన్ పెండేల రాజు, శ్రీహరివాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండేల హరికృష్ణ ల నివాసానికి పిలిచి చీర, టవల్ కప్పి వారికి రూ. 5వేలు అందజేయడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల సమయంలో తాము ప్రకటించిన మేనిఫెస్టోను తప్పనిసరిగా అమలు చేస్తామని పెండేల బ్రదర్స్ స్పష్టం చేస్తున్నారు. గతంలో కొందరికి రూ. 5వేలు ఇచ్చామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేస్తున్న పెండేల బ్రదర్స్ ను వార్డు ప్రజలు అభినందిస్తున్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

– రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాము – గోదాం వినియోగంతో 100 మందికి జీవనోపాధి – ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:** రైతుని రాజులు చేయడమే తెలంగాణ ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని వైరా ఎమ్మెల్యే మాలో త్ రామదాసు నాయక్ అన్నారు. మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దానికి అనుగుణంగానే మండలంలో సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలుచేస్తున్నట్లుఅన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల మార్కెట్ గోడౌన్ నందు మొక్కజొన్నల నిల్వ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఇటీవల మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే కు రైతులు వద్దనుండి కొనుగోలు చేసే మొక్కజొన్న పంట నిలువ చేసేందుకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు తో మాట్లాడి రైతుల సమస్యలను వివరించడంతో మార్కెట్ గోడౌన్ లో మొక్కజొన్నలు నిలువ చేసుకునేందుకు అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి మండలం లో సుమారు 8000 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన సింగరేణి మండలంలో పోడు రైతులకు ప్రభుత్వం భూమి హక్కులు కల్పించింది. అట్టి వారి భూములలో సుమారు 5వేల బోర్లు వేయించడం వలన రైతులు మొక్కజొన్న పంటలు విపరీతంగా వేసి మంచి పంట పండించుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2400 రూపాయలకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుంది అన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని మరల వర్షం పడితే రైతుల ఇబ్బందులు పడతారని ఉద్దేశంతో ఖాళీ ప్రదేశాల్లో అరబోసిన మొక్కజొన్నలను గోడౌన్ లోకి చేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . రైతులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని ప్రతి రైతు వద్ద నుండి మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత గోడౌన్ సరిపోకపోతేఅవసరమైతే జిన్నింగు మిల్లు లో ధాన్యం నిల్వ ఉంచేలా ఏర్పాటు చేస్తామన్నారు. గోడౌన్ వద్ద రహదారి మార్గం అధ్వానంగా ఉందని త్వరలో ప్రతిపాదనలు పంపి బి టి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ గోదాము వినియోగంలోకి రావటంతో సుమారు 100 మందికి జీవనోపాధి కలుగుతుంది రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా పండించిన ప్రతి గింజకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ ఐ డి. జగదీష్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కారేపల్లి ఎస్సై బైరు గోపి, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ సీఈవో హనుమంతరావు, సిబ్బంది దమ్మలపాటి కృష్ణ, నాయకులు పెదపోయిన ఉమాశంకర్, దారావత్ వినోద్,మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, సర్పంచులు దండు ప్రవీణ్,బానోత్ హిరాలాల్, వీర ప్రతాప్ టోనీ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వామి కావాలి

– సంతూర్ వారి సౌజన్యంలో భాగంగా ఇంటింటికి చేరి సంచల పంపిణీ – సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా వెల్లడి




**నేలకొండపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా వెల్లడించారు గురువారం ప్లాస్టిక్ రహిత నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు సంతూర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి చేత సంచల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ముందుగా గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి అనంతరం జరిగిన సమావేశంలో సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా పెరిగిందని దానివల్ల భవిష్యత్తు తరాలకు ఆటకం ఏర్పడుతుందని ఇప్పటికైనా ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ,సంతూర్ డిస్ట్రిబ్యూటర్ మాటూరి సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ మహేష్ , సెక్రటరీ సంపత్ పాలకవర్గ సభ్యులు చింతమల్ల సింధు, కూరాకుల ప్రమీల, తోట వాసు, సోడేపొంగు ఈశ్వరి, కూచుపూడి శ్రీదేవి, రేపాకుల రాంబాయమ్మ, వంగవీటి పవన్ కుమార్, సామర్ల కోటేశ్వరరావు, రాయపూడి రోహిత్, కాసాని వెంకటమ్మ, కోడిరెక్క వినోద్, మన్నే సుప్రజ మరియు గ్రామ పెద్దలు, రామారావు , కేవ్ రెడ్డి ,సూరయ్య వెంకటేష్, ప్రశాంత్, సందీప్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ చేసిన
# ఉద్యోగులకు ఐఎన్‌టియుసి కోటి ఘన సత్కారం



**సత్తుపల్లి ఏప్రిల్30(ప్రజా జ్యోతి)**జెవిఆర్ఓసి లో పదవి విరమణ పొందిన రమేష్, బసవయ్య, పియజుదిన్ ను ఐ.ఎన్.టి.యు.సి ఘనంగా సన్మానించిన ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, పిట్ సెక్రటరీ సీతారామరాజు,జేవిఆర్ ఓసి లో సుదీర్ఘ కాలం సర్వీస్ పూర్తి చేసుకొని పదవి విరమణ పొందుతున్న ఈ పి మెకానికల్ కమ్ ఫిట్టర్ లు పామర్తి రమేష్, తన్నీరు బసవయ్య ,ఈ పి ఆపరేటర్ పియాజుదిన్ ఐఎన్ టి యుసి ఫిట్ సెక్రెటరీ సీతారామ రాజు ఆధ్వర్యంలో ఐఎన్ టి యూసీ నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటేశ్వరరావు వారి యొక్క బృందం ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వారి కుటుంబం అంతా కూడా మంచి స్థానంలో ఉన్నారని, సింగరేణిలో ఒక నిబత్తత కలిగి మంచి పేరు ప్రక్యతలు తెచ్చుకున్నారు. పని విషయంలో కానీ,తన వ్యక్తిగత విషయంలో గాని ఎటువంటి రీమార్క్ లేకుండా,చాలా సంతోషంగా పదవి విరమణ పొందుతున్నందుకు వారి శేష జీవితం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని,వారిని వారి కుటుంబ సభ్యుల ను ఆ భగవంతుడు ఏళ్ళవేలలా తోడు ఉండ, కాపాడాలి అని అని కోరారు.ఈ కార్యక్రమం లో డి ఎల్ ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, రత్నాకర్, మంగిలాల్, ( పసన్న, పొట్టి కిరణ్, ఐ వి రెడ్డి, రాంబాబు, కిషన్ రావు, రఫి, సురేష్, బాలు, రమేష్, బాలకృష్ణ, షరీఫ్, ఖాజా,చంద్రశేఖర్, చంద్ర మౌళి సంతోష్, గాలి వెంకటేష్, వి. శ్రీను, జనగాం శ్రీనివాస్, రాము, మోహనరావు, రాజేందర్,చాంద్ ,శ్రీకాంత్, సతీష్, రషీద్, ఏ వి రావు, రాజ్ కుమార్, విజయ్, మాలోత్ అశోక్, బాలకృష్ణ, ఆవుల శ్రీను, ఈశ్వర్, లింగమూర్తి, రాజు, గౌస్, కట్ట కృష్ణ, మోహినుద్దీన్ నాయకులు కార్యకర్తలు, డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాలొగొన్నారు.


# ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ అధికారి

– రూ 10 వేలు తీసుకుంటూ ఉండగా, పట్టుబడిన బీట్ అధికారి
– ఏజెన్సీలో చైతన్యవంతులయ్యారు: ఏసీబీ బీఎస్పీ వై రమేష్



**గుండాల. మార్చి. 30. ప్రజా జ్యోతి** పోడుభూమి విషయంలో రైతు నుండి పదివేలు లంచం తీసుకుంటున్న బీట్ ఆఫీసర్ ఏసీబీ వలగలో చిక్కాడు. గురువారం నాడు మండలం నడిమిగూడెం బీట్ అధికారిగా పనిచేస్తున్న బానోత్ నరేష కు ఇటీవల సాయన్నపల్లి బీట్ కు అదనపు బాధ్యతలు సాయనపల్లి బీట్ కు ఇన్చార్జిగా పనిచేస్తున్నాడు సాయనపల్లి పంచాయతీ నుండి రైతు పోడుభూమి విషయంలో బీట్ అధికారి బానోతు నరేష్ పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ డిఎస్పి వై రమేష్ బృందానికి రెడ్ అండ్ గా దొరికిపోయాడు వివరాలు ఇలా ఉన్నాయి సాయనపల్లి పంచాయతీలోని ఓ రైతు పోడుభూమి సాగు చేసుకుంటుండగా , ఇటీవల పోడు భూముల్లో కొంత భాగాన్ని అదే రైతుచే టచ్ కొట్టించారు, మిగతా భూమిలో సాగు చేసుకోవాలంటే 15 వేలు కావాలంటూ బీట్ అధికారి కోరగా, రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సమాచారం తెలుసుకున్న ఏసీబీ అధికారులు గురువారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయంలో బీట్ ఆఫీసర్ నరేష్ రైతు నుండి 10, వేలు లంచం తీసుకుంటుండగా రెడ్డి హండ్రెడ్ గా పట్టుకున్నారు మారుమూల గ్రామాల నుండి ఏసీబీకి ఫిర్యాదులు అందేస్థాయిలో ప్రజలు చైతన్య వంతులయ్యారు. ఫిర్యాదు రావడంతో వెంటనే స్పందించి పట్టుకోవడంతో ప్రజల్లో అవేర్నెస్ బాగా పెరిగింది. కాగా ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి వై రమేష్ మాట్లాడుతూ మారుమూల మండలమైన గుండాల ప్రాంతంలో అవినీతి నిరోధక శాఖపై పూర్తి అవగాహన ఉందని, దీనిలో భాగంగానే ఫిర్యాదు చేశారని, రైతు నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించడం జరిగిందని అన్నారు ఫిర్యాదు అందిన రెండు రోజుల్లో పూర్తి వివరాలను తెలుసుకొని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి బీట్ ఆఫీసర్ బానోత్ నరేషను పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయాలే తప్ప లంచం తీసుకోవడం నేరమని ఎవరైనా లంచం అడిగితే మమ్ములను ఆశ్రయించిన వెంటనే స్పందిస్తామని మాకు ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు లంచం తీసుకున్న అధికారి ఎవరైనా నేరస్తుడైనని లంచం తీసుకోవడం నేరమన్నారు.

### నూతన వధువు వరులను
## ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి దంపతులు



**చింతకాని ఏప్రిల్ 30ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో పెంట్యాల లక్ష్మయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు నవీన్ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి దంపతులు కిషోర్ తిరీష.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెన్నం బ్రహ్మచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతరపు సీతారాములు, మరియు మూడో వార్డు పూనాటి సుజాత భర్త కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ షిర్డీసాయిబాబా
# మందిరాలలో ప్రత్యేక పూజలు

అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 29 , ప్రజాజ్యోతి:** మండలం లోని షిర్డీ సాయిబాబా మందిరాలలో గురువారం పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయి మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను (శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు, పంబిహరిబాబు, ముళ్ళపూడి సూరిబాబు, విమలశ్రీదేవి,రమాదేవి, పృథ్వి , లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

మొదటిపేజీ తరువాయి..

అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

మొదటిపేజీ తరువాయి..

అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని రంగంలోకి దించినా.. విజయం మాత్రం టీఎంసీదే అని తేల్చి చెప్పారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలపైనా మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. ఎగ్జిట్ పోల్ గణాంకాలను బీజేపీ



కార్యాలయం నుంచే విడుదల చేశారంటూ ఆరోపణలు గుప్పించారు. తమ పార్టీ కార్యకర్తలు, నేతల్లో భయాందోళనలు సృష్టించేందుకు బీజేపీ సంఖ్యలను తారుమారు చేసిందని మండిపడ్డారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో తన మద్దతుదారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. రెండో దశ ఎన్నిక వేళ తన నియోజకవర్గం భవానీపూర్‌లో రాత్రంతా దాడులు జరిగాయని మమతా ఆరోపించారు. ఓట్ల లెక్కింపు నాడు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా ఉండి లెక్కింపును నిశితంగా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం టీఎంసీదే అని మరోసారి స్పష్టం చేశారు మమతా బెనర్జీ. కాగా, బుధవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిశాయి. దీంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదల అయ్యాయి. అందులో మెజారిటీ పోల్స్.. బీజేపీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నాయి. దీనిపై మమతా బెనర్జీ స్పందిస్తూ వీడియో సందేశం రిలీజ్ చేశారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

మొదటిపేజీ తరువాయి..



పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.


# యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ..32 ఏళ్లు సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసించారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను




సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు. 'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. మంచి ఛాలెంజింగ్ అధికారి రాబోతున్నారు.. రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌కు అభినందనలు' అని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.











## రేవంత్ తీరుతో పోలీస్ శాఖకు అప్రతిష్ట

### బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని పోలీసులు తప్పుల మీద తప్పులు చేస్తున్నారని, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పోలీసు డిపార్ట్‌మెంట్ బలి అవుతోందని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నాయకులను ఇరికించే కుట్రలు చేస్తున్నారని వెల్లడించారు. ఈ కేసులో 350 మంది సాక్షులను విచారించి ఇప్పటి వరకు ఛార్జ్ షీట్ దాఖలు చేయలేదని విమర్శించారు. ఛార్జ్ షీట్‌లో బీఆర్ఎస్ నాయకుల పేర్లు పెట్టాలని అధికారులపై సీఎం ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు.ఒక సీనియర్ జర్నలిస్టును ఇరికించి, అతను సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ వేస్తే బీఆర్ఎస్ నాయకుల పేర్లు చెప్తారా లేదా అని బెదిరిస్తున్నారని ఆరోపించారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967